KSR02B1147

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
డిసెంబరు 04, 2016

స్నేహ

కథా నిలయం
ENTERED
శ్రీకాకుళం



ఓ విప్లవయోధుడి కథ



యాక్టర్ డైరెక్టర్ జోడి

బాలీవుడ్ చిత్ర సీమలో వందలాది హిట్ చిత్రాలతో హిట్ డైరెక్టర్‌గా మంచి పేరు తెచ్చుకున్నారు యష్ చోప్రా. ఈ హిట్ డైరెక్టర్‌ల రేసులో శక్తి సమంతా, అనురాగ్ కాశ్యప్, మోహిత్ సూరి లాంటి మరికొందరు నిర్మాతల మధ్య ప్రస్తుతం గట్టి పోటీ నడుస్తోందనే చెప్పాలి. దర్శకులకు ప్రతిభావంతులైన నటులు తోడైతే ఇక అది సూపర్ హిట్ చిత్రంగా నిలిచిపోతుంది. 60వ దశకంలో బాలీవుడ్‌లో రాజేష్ ఖన్నా, శక్తి సమంత యాక్టర్ డైరెక్టర్ జోడీగా వచ్చిన ఆరాధనా, అమర్ ప్రేమ్, కటి పతంగ్‌లాంటి చిత్రాల ద్వారా శక్తిసమంత ఇష్టనటుడిగా తన చిత్రాల్లో ఎక్కువ అవకాశాలు రాజేష్ ఖన్నాని వరించాయి. లెజెండరీ డైరెక్టర్ యష్ చోప్రా అభిమాన నటులు అమితాబ్, షారుక్. యష్ దర్శకత్వం వహించిన కుటుంబ కథా చిత్రం దీవార్ అమితాబ్‌కి మంచి హిట్‌నిస్తే, రొమ్యాంటిక్ చిత్రం సిల్సిలా ద్వారా గుర్తింపు తెచ్చుకున్నాడు షారుక్. అప్పటి నుండి యష్ దర్శకత్వం, ప్రొడక్షన్స్‌లో వచ్చిన చిత్రాల్లో ఎక్కువగా షారుక్ లేదా అమితాబ్‌లే హీరోలు. ఈ ఇద్దరు దర్శకుల ఫార్ములానే బాలీవుడ్‌లో మరికొందరు దర్శకులూ ఫాలో అవుతున్నారు. రొమ్యాంటిక్ థ్రిల్లర్ చిత్రాల పేరు చెప్పగానే మనకి గుర్తొచ్చేది మోహిత్ సూరి. మోహిత్ దర్శకత్వంలో వచ్చిన రాజ్-2, ఆవారాపన్, హమారీ అధూరీ కహానీ చిత్రాల్లో తనతో పాటు ప్రేక్షకులకి అభిమాన హీరో అయ్యాడు హిమేష్ రేష్మియా. సెంటిమెంట్ చిత్రాలతో పాటు కమర్షియల్ చిత్రాలతో ప్రేక్షకుల్ని కట్టిపడేయగల దర్శకుడు రాజ్‌కుమార్ హిరాని. ఆయన దర్శకత్వంలో వచ్చిన 3 ఇడియట్స్, మున్నాభాయ్ ఎంబిబిఎస్, లగేరహో మున్నాభాయ్, పికె చిత్రాల్లో ప్రధాన పాత్రల్లో కనిపిస్తాడు తన అభిమాన నటుడు బొమన్ ఇరానీ. సర్ఫరోష్ చిత్రం ద్వారా నవాజుద్దీన్ సిద్దికికి నటనపై ఉన్న తపనని గుర్తించిన అనురాగ్ కస్యప్ బ్లాక్ ఫ్రైడే, దేవ్ డి చిత్రాల్లో చిన్న చిన్న పాత్రలతో ప్రోత్సహించినా ఈ యాక్టర్ డైరెక్టర్ జోడీలో వచ్చిన గ్యాంగ్స్ ఆఫ్ వస్సీపూర్ నవాజుద్దీన్‌కి మంచి పేరు తెచ్చిపెట్టింది. వీరితోపాటు అడ్జెడియా అభిమాన హీరోయిన్ దీపికాపదుకోన్, సంజయ్‌లీలా బన్సాలి ఐష్, కాజోల్ కరణ్ జొహర్, పరేష్ రావల్, అక్షయ్ కుమార్‌ల దర్శకుడు ప్రియదర్శన్ ఇలా చెప్పుకుంటూ పోతే ఈ హిట్‌లిస్ట్ చాలాపెద్దదే అవుతుంది.





ENTERED
KSR02131147

అతడి మాటలు మార్చేస్తాయి. తమ గురించి ప్రపంచం గురించి యువ మెదళ్ల ఆలోచన మార్చేస్తాయి. అతడి సందేశాలు కదిలిస్తాయి. జాతి వైరం గురించి ప్రకృతి విధ్వంసం గురించి పెద్దల హృదయాల్ని కదిలిస్తాయి. 'ఇంట్రో' అనే ఓ చిన్న వీడియోతో తన ప్రపంచాన్ని ఆవిష్కరించే అతడి వయసు మూడు పదుల్ని ఇంకా దాటలేదు. అయినా ఆరు పదుల జ్ఞానాన్ని, అనుభవాన్ని, ఆలోచనని కలిగి ఉంటాయి కొన్ని నిమిషాల వీడియోలు. నల్లజాతి సంచలనం క్వీన్ లతీఫాకు తనకన్నా వయసులో ఓ తరం చిన్నవాడైన ఆ యువకుడు స్ఫూర్తి. ఓప్రా విన్‌ఫ్రేకు అతడో విజనరీ ఫిల్మ్‌మేకర్. అతడే ఓ శక్తివంతమైన సందేశం. పేరు ప్రిన్స్ ఇ.ఎ.. చేసేది యూట్యూబ్ వీడియోలు. చెప్పేది మాటలు. స్పోకెన్ వర్డ్ ఆర్టిస్ట్‌లనే నేటి తరపు యువ తెగకు ఇంచుమించు ఓ నాయకుడు.

మాటల్ని రగిలిస్తాడు

అమెరికా జాతి వివక్ష, అగ్రదేశాల గుత్తాధిపత్యం, భూమిని మింగేస్తున్న కాలుష్యం వంటి పెద్ద సమస్యల నుంచి... ప్రేమ కుంగుబాటు, కెరీర్ తడబాటు, వ్యసనాల తప్పుడుబాట వంటి యువత సొంత సమస్యల వరకు ప్రిన్స్ ఇ.ఎ. మాట్లాడతాడు. పదం పదం భగ్గున మండే మాటల ప్రవంతి... అక్షరం అక్షరం సాంత్వన పరిచే పదాల అమరిక ఉంటుందీ ర్యాపర్ స్పోకెన్ వర్డ్ వీడియోల్లో. అక్షరాల సమీకరణ... పదాల కూర్పు... జనం భాషాయాసా ఆ వీడియోలకు లక్షలాది మంది అభిమానుల్ని సంపాదించిపెట్టాయి. ప్రపంచవ్యాప్తంగా ఫాలోవర్లు పోగయ్యారు. యువత ఆలోచన సరళిని ప్రభావితం చేసే స్థాయిలో గొప్ప ప్రేరణాత్మక, సందేశాత్మక స్ఫూర్తి దాయక ఇంకేం రాయొచ్చో అవన్నీ కూడా ప్రిన్స్ వీడియోలకు ఆపాదించేయొచ్చనేంతగా వాటిని చూస్తారు. కామెంట్లు రాస్తారు. రిచర్డ్ విలియమ్స్ అతడి అసలు పేరు. ప్రిన్స్ ఇ.ఎ. అనేది వేలాది ఏళ్లనాటి సుమేరియన్ జానపద సాహిత్యం నుంచి తీసుకున్నాడు. తనకు తానుగా పేరు పెట్టుకున్న దానికి అర్థం 'భూమికి చెందిన యువరాజు' అని. ఇక్కడే భూమికి యువరాజు కాదని చెబుతాడు. తన కన్నా మన కన్నా భూమే ముందనే స్పృహ కలిగిస్తాడు. అమెరికాలోని మిస్సోరిలో పుట్టి పెరిగిన రిచర్డ్ సెయింట్ లూయిస్ విశ్వవిద్యాలయంలో ఆంత్రోపాలజీ డిగ్రీ చేశాడు. 'మాగ్నా కమ్ లాడా' అనే ఉన్నత శ్రేణిలో విద్యను ముగించిన గౌరవాన్ని అందుకున్నాడు. మనిషి, సమాజం తీరు పరిణామాల గురించి లోతుగా అధ్యయనం చేశాడు. అప్పుడు హిప్‌హాప్ ఆర్టిస్ట్‌గా కూడా పనిచేశాడు. కళల్ని సమాజ పరివర్తన, మనిషి వికాసానికి వాడొచ్చనే విషయం అతడి అధ్యయనంలో తెలుసుకున్నాడు. అప్పటికే అమెరికాలో అణచివేస్తోన్న నల్లజాతీయుల సింబాలిక్ హిప్‌హాప్ సంస్కృతి, కళను రుజుమార్గంలో వాడితే బాగుంటుందనే ఆలోచన చేశాడు. అలా సంగీత కళాకారుడిగా మారాడు. కళా వికాసానికి 'ఐ మేక్ స్మార్ట్ కూల్' అనే వేదిక, ఉద్యమాన్ని ప్రారంభించాడు. విజ్ఞానం, మేధ, స్వేచ్ఛాలోచన, సంఘటితతత్త్వం, సృజనల్ని హిప్‌హాప్‌లో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఉద్దేశించే.. ఈ ఉద్యమం.

మాటల మలుపు

2014 తర్వాత అతడి దృష్టి పూర్తిగా సామాజిక సమస్యలు, యువత సమస్యలు, ప్రపంచ సమస్యల మీద పడింది. తన కళను, విద్యను కలగలపి యూట్యూబ్ వీడియోలు రూపొందించడం మొదలు పెట్టాడు. అతడి వీడియోలు కేవలం ఆకట్టుకునే విధంగానే కాక తీవ్రంగా ఆలోచించే విధంగా ఉండటంతో 50 లక్షల వీక్షణల్ని దాటేశాయి. కొన్ని లక్షల మంది అతడి యూట్యూబ్ చానెల్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకున్నారు. ప్రాచీన తత్త్వసారాన్ని కొత్త తరానికి తేలిగ్గా అందించే ర్యాపర్‌గా పేరు తెచ్చుకున్నాడు. 2011లో మ్యూజిక్ కెరీర్ ప్రారంభించిన ప్రిన్స్ ఇ.ఎ. అతి తక్కువ కాలంలోనే స్టార్ అయిపోయాడు. డిస్కవర్ మేగజీన్‌లో ప్రత్యేక వ్యాసం రాయబడిన తొలి హిప్‌హాప్ ఆర్టిస్ట్‌గా సంచలనం సృష్టించాడు. 'ది అడాల్సెన్స్' (2008), 'ది రిజెక్ట్స్' (2014), 'ది బ్రెయిన్' (2010), 'ది డిఫెరెంట్ మ్యాన్' (2011), 'ఆల్ డే' (2013) వంటి మిక్స్ టేపులు, సింగిల్స్‌తో యువత మనసుల్ని కదిలించాడు. ఎన్నో హిప్‌హాప్ పోటీల్ని గెలిచాడు. వీటన్నింటి నుంచి కొన్ని రోజులు విరామం తీసుకుని తన గురించి శోధించడం మొదలు పెట్టాడు. ఆ తర్వాత ప్రపంచానికి, ప్రకృతికి, చైతన్యానికి కనెక్ట్ అయిపోయాడు. దాన్ని తన వీడియోల్లో చూపించాడు. 'ఇట్ విల్ పాస్', 'ఐ జస్ట్ స్యూడ్ ది స్కూల్ సిస్టమ్', 'ఎవ్రీబడీ డైస్, బట్ నాట్ ఎవ్రీబడీ లివ్స్', 'లవ్', 'వై ఐ థింక్ దిస్ వరల్డ్ షుడ్ ఎండ్', 'సారీ ఫ్యూచర్ జనరేషన్స్', 'లేబుల్స్' వంటి వీడియోల్లో ప్రిన్స్ ఇ.ఎ. బాధపడతాడు, ఆవేశపడతాడు, ఆక్రోశిస్తాడు, వివరిస్తాడు, సర్దిచెబుతాడు, సందేశమిస్తాడు. ఇవన్నీ కూడా కొన్ని

నిమిషాల నిడివిలోనే ఉంటాయి. ఇంకా సరిపోదనుకుంటే ఒక్క మాటలో ప్రపంచ సమస్యలకు పరిష్కారం చెప్పాలంటే మాటెందుకు పదం చాలంటాడు. అది 'ప్రేమ' అంటాడు. సాటి వ్యక్తిని, ప్రాణిని, సమాజాన్ని, జాతిని... మొత్తంగా ప్రపంచాన్ని ముఖ్యంగా తమను స్వచ్ఛంగా ప్రేమిస్తే చాలని 'లవ్' వీడియోలోను చెబుతాడు. చివరిగా 'మ్యాన్ వర్సెస్ ఎర్త్'లో గెలుపొద్దంటాడు.

– ఏజే

ఇండెక్స్

విజేత..................3

హిమాచల్ విక్కీ

స్టార్........4

పరి'పూర్ణ' తార

నవ్వుల్ పువ్వుల్......... 5

వింత లోకం...........10

తేలే హోస్టళ్లు

సందర్భం............... 11

ప్రభావితం చేసేస్తారు

కవిత్వమ్...............14

తీరం లోపల

ఓ విప్లవ యోధుడి కథ

అట్టమీది కథ...6

నా కళ్ళతో - 12

ఒంటరిగా.. 196 దేశాలు

తెలుసా....................15

మన హక్కులు

కథ 16

ఒక్క రూపాయి

రుచి.....................21

ఆల్మండ్ కేక్

బాల నేస్తాలు............23

కాలి చిత్రకారిణి

పద వికాసం.....

....24

ఆకట్టుకున్న గ్రాఫిక్ ఫైట్స్

20-11-2016 నాటి అట్టమీది కథ.. గ్రాఫిక్స్ ఫైట్స్ రచన ఆసక్తికరంగా ఉంది. సకల సద్గుణాల చైతన్యశీలి గంగమ్మ వంటి మహనీయురాలిని పరిచయం చేసిన అల్లూరి మన్మోహిని గారికి కృతజ్ఞతలు. ప్రశ్నించే విధానాన్ని పెంపొందించేం దుకు కృషి చేస్తున్న ది హిస్టరీ ప్రాజెక్ట్ సఫలవంతమ వ్వాలని ఆశిస్తున్నాను. కాందిశీకులు, దళితస్వరం అభ్యుదయ భావపరంప రలను పలికిస్తూ కలం కదిపిన తీరుకు మా జే జేలు. చితికిన బతుకులు కథాకర్తకు అభినందనలు. 'గాజు పూదోటలు' చిత్ర రాజాలు భలేవు న్నాయి. స్పైసీ సంత ఘుమఘుమ లాడించింది. ఆకుపచ్చ కళ్లలో కథనం కదిలించింది.

నేమాన సుభాష్‌చంద్రబోస్, విశాఖపట్నం

షర్బత్ బతుకు దుర్భరం

ఆఫ్ఘన్ శరణార్థి షర్బత్ గులా బ్రతుకు చిత్రం చలింపజేసింది. చైతన్య మూర్తి గంగమ్మ జ్ఞాపకాలు పలువురికి స్ఫూర్తి కలిగిస్తాయి. మొరాకో స్పెషల్ స్పైసీల ఘుమఘుమలు తృప్తిగా ఆస్వాదించాం. భారీ సినిమాల్లో కనిపిస్తున్న గ్రాఫిక్ మాయాజాలంపై ప్రత్యేక కథనం విశేషంగా ఆకర్షించింది. ఆబుదాబి అందాలు కనువిందుచేసాయి. వన్యప్రాణి రక్షణ, ప్రకృతి



పరిరక్షణ కోసం తమిళనాడులో 8 గ్రామాల ప్రజలందరూ ఏకతాటిపై నిలబడి దీపావళి సంబరాలకి దూరంగా ఉండడం హర్షించ తగిన విషయం.

టి. సత్యనారాయణ మూర్తి, విశాఖపట్నం

చైతన్య శీలి గంగమ్మ

20-11-2016 స్నేహ ఆదివారం సంచికలో గ్రాఫిక్స్ ఫైట్‌లు శీర్షికతో వచ్చిన కథా కథనం నన్ను మిక్కిలి అబ్బురపరిచి పరవశింపజేసి గగన తలంలో విహరింపజేసింది. గ్రాఫిక్స్ ఫైట్లను గురించి వివరంగా, విశద పరిచిన వ్యాసంలో సామాన్య సినిమా పాఠకుడికి తెలియని సాంకేతిక పరమైన విషయాలను విడమరచి తెలియజేయడం అభినందించ దగ్గ విషయం. సకల సద్గుణాల చైతన్యశీలి గంగమ్మను గురించి ఆమె కరుణా మయమైన జీవిత విధాన సరళిని పాఠకులకు అందించి అలరింపజేయడం అభినందనీయం. గంగమ్మగారి సేవా నిరతి, సౌమ్యత, శ్రమతను గూర్చి మనం నేర్చుకోవాల్సిన అవసరమున్నది.

కై.ప నాగరాజు, అనంతపురం

ఆ పచ్చ కళ్లలో

నేషనల్ జాగ్రఫిక్ ముఖ చిత్రంగా వచ్చిన షర్బత్ గులా పచ్చకళ్ళు ఎక్కువ మందిని ఆకర్షించినా భగ్గుమన్న ఆ కళ్లలోతుల్లో దాగున్న ఉద్వేగ గాథ చదివి చలించిపోయాం. ఆఫ్ఘన్ శం ణార్థిగా దుర్భరమైన జీవితాన్ని గడపడం తోపాటు స్థాని కత సమస్య జీవితాంతం వెంటా డుతూనే ఉంది. ఇప్పటికైనా ఈ చిక్కుముడులు వీడి తనకి సరైన పౌరసత్వం లభించాలని కోరు కుంటున్నాం. అట్ట మీది కథ గ్రాఫిక్ ఫైట్స్ ద్వారా సినిమాల్లో గగు ర్పాటుకు గురిచేసే స్టంట్స్, ఫైట్స్‌ను చిత్రీకరించే విధానాన్ని వివరంగా అందించిన తీరు ఆకట్టుకుంది. గాజు పూదోటలు, స్పైసీ సంత, నిండువెలుగులు, నేను కీర్తి, జుత్తు వారస త్వం, మనిషి ముఖాన్ని పోలిన రాళ్లు బాగున్నాయి.

ఎన్ ఝాన్సి, విజయవాడ

సంచికపై మీ అభిప్రాయాలను పంపాల్సిన చిరునామా: స్నేహ, ప్రజాశక్తి, డోర్ నెం: 27-30-4, ఆకుల వారి వీధి, గవర్నర్ పేట, విజయవాడ.-520002. మెయిల్ అడ్రస్ : snehaweekly.praja@gmail.com

హిమాచల్ 'వికెట్'



చిన్నతనంలో క్రికెట్‌లో ఓనమాలు నేర్చుకోలేదు...ఆసక్తే అయుధంగా క్రికెట్‌బరిలో ఒంటరిగా అడుగుపెట్టింది. ఓ మారుమూల గ్రామంలో పుట్టి 16 ఏళ్ల ప్రాయంలో క్రికెట్‌లో తొలి పాఠాలు మొదలెట్టి గిల్‌క్రిస్ట్ స్ఫూర్తితో భారత్ జట్టు వికెట్ కీపర్ స్థాయికి ఎదిగింది. హిమాచల్ ప్రదేశ్ నుండి భారత్ తరపున మహిళా క్రికెట్ జట్టుకు ప్రాతినిథ్యం వహించిన తొలి క్రీడాకారిణిగానే కాక అంతర్జాతీయ క్రికెట్ పోటీల్లోకి అడుగుపెట్టిన తొలి క్రికెటర్‌గా ఈ క్రీడలో సత్తా చాటుతోంది సుష్మా వర్మ.

ఆహ్లాదకర వాతావరణానికి నెలవైన సిమ్లాలో పుట్టిన సుష్మా వర్మ ఓ వైపు క్రీడల్లో ముందుకు సాగుతూనే మరో పక్క చదువులో రాణించింది. తండ్రి చేసే ఉద్యోగంలో నిరంతర బదిలీలతో చిన్నతనంలో చదువులో కొంత ఇబ్బంది ఎదుర్కొన్నా మాస కమ్యూనికేషన్స్‌లో డిగ్రీ పూర్తి చేసింది. 2009లో సిటీ లైబ్రరీలో పేపర్ చదువుతుండగా హెచ్‌పిసీఎకు చెందిన ఓ పత్రికా ప్రకటన విడుదలైంది. కాంగ్రా జిల్లాలో బాలికల రెసిడెన్షియల్ క్రికెట్ అసోసియేషన్ ప్రారంభిస్తున్నటు తెలిపిన ఆ ప్రకటన చూసి ఎగిరి గంతేసింది సుష్మా. అకాడమీలో చేరతానని ఇంట్లో చెప్పడం వారంతా సరే అనడం తన ఆనందాన్ని రెట్టింపుచేశాయి. సొంత ఊరులో మూడు రోజుల పాటు సాగే ట్రైల్స్‌కు హాజరు కావడానికి దరఖాస్తులను నింపింది. దీనికి హాజరైన 30 మందిలో కాస్తో కూస్తో క్రికెట్‌లో అనుభవం సుష్మాకు మాత్రమే ఉండటంతో సునాయాసంగా ఎంపికైంది. తొలి బ్యాచ్‌లో 23 ఏళ్ల గరిష్ట వయో పరిమితి వరకు క్రీడాకారులని చేర్చుకున్నారు. టీనేజ్‌లో జట్టుకు ఎంపికైన సుష్మ రోజువారీ ప్రణాళికతో ప్రాదాన్యత అంశాల వారీగా పనులన్నీ పూర్తి చేసేది. రెసిడెన్షియల్ అకాడమీ వాతావరణం ఆమెకు ఆహ్లాదకరంగా మారటంతో శిక్షణ సాఫీగానే సాగింది. ఓ సంవత్సరం పూర్తి అయ్యాక అకాడమీని హిమాచల్ ప్రదేశ్ నుంచి ధర్మశాలకు మార్చారు. దీంతో సుష్మ డిగ్రీ చదవడానికి రోజూ 18 కిలోమీటర్లు ప్రయాణించి కళాశాలకు చేరుకుని తిరిగి క్రికెట్ శిక్షణకు కూడా వెళ్లేది. ఇలా చదువును, క్రికెట్‌ను సమ ప్రాధాన్యతలతో కొనసాగించింది. అదే సంవత్సరం అండర్-19 జట్టుకు సుష్మ ఎంపికైంది. ఆ తర్వాత క్రీడపై మంచి అనుభవం సాధించడంతో 2010-11లో ఆల్ ఇండియా ఉమెన్స్ అండర్-19 టోర్నీకి సారథ్యం వహించింది. జోనల్ స్థాయి అనుభవంతో ఛాలెంజర్ ట్రోఫీకి సుష్మా ఎంపికైంది. అదే సంవత్సరం ఆస్ట్రేలియాలో జరిగే బోర్డ్స్ ఎలెవెన్ మ్యాచ్‌తో సుష్మాని ఆడించడం జరిగింది.

ఐసిసి టి 20తో అరంగ్రేటం....

రెగ్యులర్ కీపర్ కరుణా జైన్ వరల్డ్‌కప్‌లో నిరాశ పర్చడంతో బంగ్లాదేశ్ సిరీస్‌కు భారత సెలక్టర్లు సుష్మా వర్మకు చోటు కల్పించారు. స్వదేశంలోనే అంతర్జాతీయ మ్యాచ్‌లో ఆడే అరుదైన అవకాశం సుష్మాకి లభించింది. వడోదరలో 2013 ఏప్రిల్‌లో జరిగిన టి 20 సిరీస్ ద్వారా హిమాచల్ ప్రదేశ్ నుంచి అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ ఆడిన తొలి మహిళా క్రీడాకారిణిగా నిలిచింది సుష్మ. 2014 నవంబర్ 16న దక్షిణాఫ్రికా సిరీస్ సందర్భంగా టెస్ట్ మ్యాచ్‌ల్లోనూ, నవంబర్ 24న వన్డేల్లోను రంగ ప్రవేశం చేసింది.

స్టంపింగ్‌ల్లో దిట్ట

అనుకోని రీతిలో భారత్ మహిళా జట్టుకు పూర్తిస్థాయి వికెట్ కీపర్‌గా అందల మెక్కింది. అనతి కాలంలోనే భారత్ మహిళా క్రికెట్ జట్టులో వికెట్ కీపర్‌గా తనదైన ముద్ర వేసుకుంది..

రాష్ట్ర అసోసియేషన్ నుంచి విశేష మద్దతుతోనే తాను క్రికెట్‌లో రాణించానని గర్వంగా చెబుతుంది. శిక్షణ కాలంలోనే గిల్‌క్రిస్ట్, ధోనీ తదితరులు టెస్ట్ సమయాల్లో స్టంపింగ్స్ ఏ విధంగా చేస్తున్నారు? లెగ్‌బైను ఏ విధంగా నిలువరించాలన్నా అంశాల్ని తెలుసుకునేందుకు టీవీల్లో ఎక్కువ సమయం చూసి ప్రాక్టీస్ చేసేది. కివీస్‌పై మూడో టి 20లో నాలుగు స్టంపింగ్‌లు చేసి ప్రపంచ రికార్డు సమం చేయడం తన కెరీర్‌లో మరపురాని సంఘటనగా అభివర్ణించింది సుష్మా. మహిళా క్రికెటర్లను ప్రోత్సహించడం మంచి పరిణామంటారు సుష్మా. రానున్న ఐదేళ్ల కాలంలో తన కెరీర్‌కు ఎలాంటి ఢోకా ఉండదని ఆమె ధీమా వ్యక్తం చేస్తోంది. ప్రపంచ కప్ ట్రోఫీ గెల్చుకున్న భారత మహిళా క్రికెట్ జట్టులో సభ్యురాలిగా ఉండటమే తన కచ్చితమైన లక్ష్యంగా ముందడుగేస్తోంది సుష్మా.

-ఈశ్వర్ నెట్టెం

పరిపూర్ణ తార

పూర్ణ పేరు విన్నా ఆమెను చూసినా మన తెలుగింటి అమ్మాయే అనిపిస్తుంది. కానీ ఆమెది కేరళ. అసలు పేరు షమ్నా ఖాసిం. నటిగా బాగా పరిచయమున్న పూర్ణ మంచి శాస్త్రీయ నృత్యకారిణి. అదే ఆమెను బుల్లితెర వైపు అడుగులు వేయించింది. ఆ తర్వాత మోడలింగ్‌లోను రాణించి దక్షిణాది వెండి తెర తారలా వెలుగుతోంది. పరిపూర్ణ నటిగా గుర్తింపు తెచ్చుకోవడం కోసం డీ-గ్లామర్ రోల్స్‌కు పెద్ద పీట వేస్తోంది.

● కేరళలోని కన్నూర్‌లో జన్మించిన పూర్ణ ప్రస్తుతం కొచ్చిన్‌లో ఉంటోంది.

● పూర్ణా తండ్రి ఖాసిం, తల్లి రమ్లాబీవీ. వీరికి ఐదుగురు సంతానం. అందరికంటే చిన్నది పూర్ణా.

● పూర్ణా కన్నూర్‌లోని ఉర్సులీన్ సీనియర్ సెకండరీ స్కూలులో హైస్కూలు విధ్యనభ్యసించింది. దూర విద్య ద్వారా ఆంగ్లంలో బి.ఎ. చేసింది.

● పూర్ణా పుట్టింది పల్లెటూరు అయినా తల్లి ప్రోత్సాహంతో చిన్నతనం నుంచే సెయింట్ థెరీసా స్కూలులో నృత్యం నేర్చుకుంది. గొప్ప నర్తకిగా పేరు రావడంతో ఎన్నో ప్రదర్శనలిచ్చింది.

● ఆ గ్రామంలో శాస్త్రీయ నృత్యం నేర్చుకున్న మొదటి అమ్మాయి కూడా పూర్ణానే.

● వివిధ కళల్లో అద్భుత ప్రతిభ కలిగిన పాఠశాల విద్యార్థినులను ప్రోత్సహిస్తూ కేరళ ప్రభుత్వం అందించే 'కళాతిలకం' సత్కారాన్ని కూడా సొంతం చేసుకుంది పూర్ణ. పళ్లెం మీద భరతనాట్యం చేసిన ఓ పోటీల్లో అప్పట్లో స్వర్ణ పతకం దక్కింది.

● పూర్ణా బుల్లి తెరకు సంబంధించిన 'సూపర్ డాన్సర్' అనే నృత్య పోటీల్లో పాల్గొని అభిమానుల్ని సంపాదించుకుంది.

● ఆ సమయంలో సినిమా అవకాశాలు వచ్చినా చదువుకోవాలనే తపనతో నిరాకరించింది పూర్ణా.

● రియాల్టీ షో చేసే సమయంలో తమిళ చిత్రం 'మునియండి విలన్‌జియల్ మున్రామండు' సినిమాలో మోహన్‌లాల్ కూతురుగా నటించే అవకాశం దక్కింది.

● 2004లో మలయాళంలో 'మంజు పొలోరు పెంకుట్టి' చిత్రంతో రంగుల ప్రపంచంలోకి అడుగుపెట్టింది. అదే ఏడాది 'హృదయతిల్ సూక్షిక్కన్' అనే చిత్రంలో మోడల్ పాత్ర ద్వారా వెండి తెరకు పరిచయమైంది.

● 2006లో 'శ్రీమహాలక్ష్మి' చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యింది. 2010లో సీమటపాకాయ్'తో మంచి గుర్తింపు తెచ్చుకొని తెలుగు ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొంది.

● రవిబాబు దర్శకత్వంలో వచ్చిన హార్రర్ చిత్రాలు అవును(2012), అవును2 (2014) సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైంది.

● స్వతహాగా హార్రర్ సినిమాలంటే భయపడే పూర్ణా 2010లో వరుసగా ఆ శైలి సినిమాల్లోనే నటించింది.

● ప్రస్తుతం పూర్తిచేసిన 'అవంతిక' ,రాక్షసి చిత్రాలు ఈ తరహాలోవేనట.

● 2015లో వచ్చిన 'రాజు గారి గది' చిత్రంలో పాత్రతో హార్రర్ క్వీన్ అనే ముద్ర మరింత బలపడింది. కానీ ఆమె మిగతా పాత్రల్ని కూడా అద్భుతంగా నటించగలదు.

● ఈ నెలలో విడుదలైన 'జయమ్ము నిశ్చయమ్మురా' చిత్రంతో ఆ విషయాన్ని నిరూపించుకుంది. ఇందులో రాణి పాత్రలో అందంగా, హుందాగా, పక్కా పల్లెటూరి అమ్మాయిలా రెండు పార్శ్వాలను ప్రదర్శించిన పూర్ణా నిజజీవితంలో మాటకారి.

● ఈ చిత్రంలో పెళ్లి కాని అమ్మాయి పాత్రలో నటిస్తున్నంత సేపు 'పెళ్లి చేసుకోవే' అని తరచుగా వాళ్లమ్మ చెప్పే మాటలు గుర్తుకొచ్చేవట పూర్ణాకు.

● మిష్కిన్ దర్శకత్వంలో నటిస్తున్న తమిళ చిత్రం 'సవరకత్తి'లో చేస్తున్న పాత్ర తను ఎప్పుడూ చేయని పాత్రట. ఆ పాత్రలో ఎంతగా లీనమైందంటే ఆడియో ఫంక్షన్‌లో తనలోని భావోద్వేగాల్ని ఆపుకో లేక ఏడ్చేసింది. అందులో అప్పటికే ఇద్దరు పిల్ల లున్న గర్భవతిగా ఓ క్షురకుని భార్యగా నటిస్తోంది.

● ఐటమ్ సాంగ్స్ అంటే పూర్ణాకు ఇష్టముండదట. 'శ్రీమంతుడు'లో ప్రత్యేక గీతంలో నటించింది కానీ అది ఐటమ్ సాంగ్‌గా పరిగణించలేం.

● పూర్ణాకు వెస్టర్న్ కాస్ట్యూమ్స్ చాలా ఇష్టమైనా చీర, లంగాఓణీ, సల్వార్ కమీజ్‌లో చూసేందుకే అభిమానులు ఇష్టపడుతుండటంతో, వారి ఇష్టాన్నే తన ఇష్టంగా మార్చుకుంది.

● పూర్ణా అసలు పేరును చాలామంది సరిగా పలకడంలేదని తొలి తమిళ సినిమాకు మేనేజర్ తన కూతురు పూర్ణా పేరును పెట్టాడు.

● పూర్ణా 'ఒక్కసారి అవును ఒక్కసారి కాదు' (2016), 'మామ మంచు అల్లుడు కంచు' (2015), లడ్డుబాబు(2014), నువ్వలా నేనలా (2014) చిత్రాలలో నటించింది.

● త్వరలో మరో చిత్రంలో హిందీ నటి రేఖతో, తమిళ చిత్రంలో అరవింద్‌స్వామి భార్యగా కనబడబోతోంది పూర్ణా. ✦

నవ్వుల్ - పువ్వుల్

డిస్కనెక్ట్

వెంగళప్ప : నిన్న మీ దగ్గర తీసుకున్న ప్రింటర్ పనిచేయడం లేదు. దాన్ని వాపసు ఇచ్చేస్తున్నాను.

షాపు ఓనర్ : ఎందుకు పనిచేయడం లేదు. అసలు దాన్ని కంప్యూటర్‌కి సరిగ్గా కనెక్ట్ చేశారా?

వెంగళప్ప : నాకు ప్రింటర్‌తో తప్ప కంప్యూటర్‌తో పనిలేదు.

మూడు ముళ్లు

రమేష్ : స్మార్ట్, రిచ్, బ్యూటిఫుల్ అమ్మాయిని పెళ్ళాడాలనుకుంటున్నాను.

సురేష్ : మరి ఆలస్యం ఎందుకు..?

రమేష్ : మూడు సార్లు పెళ్ళి చేసుకోవడం ఏం బాగుంటుందా అని ఆలోచిస్తున్నా...!



పర్సనల్

కోతులు గడ్డి ఎందుకు తినవు...' అని వెంగళప్ప తన స్నేహితుడికి మెసేజ్ పంపాడు.

చిర్రెత్తుకొచ్చిన స్నేహితుడు 'అది పూర్తిగా నీ పర్సనల్ మ్యాటర్ నాకెలా తెలుస్తుంద'ని రిప్లై పంపాడు.

అతి భరోసా



భార్య : ఇలాంటి చెత్త సరుకు తెచ్చి నా ముఖాన కొట్టారు. ఇంతకీ కొనేటప్పుడు మీ రెండు కళ్లూ ఏమయ్యాయి..?

భర్త : మా షాపులో సరుకు గురించి ఆలోచించవద్దు. కళ్లు మూసుకుని తీసుకెళ్లండని పదే పదే చెప్తేనూ...!

'టాక్' టైమ్

అప్పారావు : హలో కస్టమర్ కేరా?

ఎగ్జిక్యూటివ్ : అవును

అప్పారావు : మా అబ్బాయి సిమ్ కార్డు మింగేశాడు సార్..!

ఎగ్జిక్యూటివ్ : దానికి మేమేం చేయగలమండీ!

అప్పారావు : ఆ సిమ్ కార్డులో వంద రూపాయల బ్యాలెన్స్ ఉంది.. వాడు మాట్లాడితే ఆ బ్యాలెన్స్ కట్ అవుతుందా సార్?

ఎగ్జిక్యూటివ్ : ఆ....



రామారావు : నా భార్య గొప్ప మెజీషియన్.

రాజారావు : నిజమా!

రామారావు : అవును. ఎంత చిన్న విషయాన్నయినా క్షణాల్లో వాదులాటగా మార్చగలదు.

తల్లి : అరెరే...! కిట్టూ అదేంట్రా టీవీ మీద నీళ్లు పోస్తున్నావ్?

కిట్టు : నన్ను ఆపకమ్మా..! ఆక్కడ ఇల్లు అంటుకుపోతోంది.

కిసుక్కు సిత్రం



నాకు నచ్చిన కార్టూన్

\- ప్రభాకర్

ఏయ్ ఏంటి చూస్తున్నావ్..?

ఓ విప్లవ యోధుడి కథ

కె. అంజన

ఫైడల్ కాస్ట్రో! నిలువెత్తు ఉత్తేజం. విప్లవం. పోరాటం. నిప్పు కణం. ఉద్యమ కెరటం. కమ్యూనిస్టు శిఖరం. అంతులేని ధిక్కారం. అన్నిటినీ మించి నవ క్యూబా రూపశిల్పి. ప్రపంచ పెద్దన్నలా వ్యవహరించే అమెరికాకు కూత వేటు దూరంలో నిలబడి...అదరక బెదరక...ఆంక్షలకు వెరవక... స్వేచ్ఛగా, స్వతంత్రంగా, సగౌరవంగా దేశాన్ని ముందుకు నడిపిన తెగువరి. ఆ విప్లవ యోధుడి కథే ఈవారం కవర్ స్టోరీ.

ఫైడల్ అలెజాండ్రో కాస్ట్రో రుజ్! బిరాన్ నేల మీద పుట్టిన క్యూబన్ ముద్దు బిడ్డ. తండ్రి ఏంజల్ కాస్ట్రో. తల్లి లీనా రుజ్. ఆమె ఏంజల్ కాస్ట్రో మొదటి భార్య దగ్గర వంట మనిషిగా పనిచేసేది. ఏంజల్–లీనాకు మొత్తం ఏడుగురు సంతానం. చదవడం, రాయడం రాదు. పిల్లలు కొద్దిగా ఎదిగాక...పట్టుదలతో నేర్చుకున్నారు. వాస్తవానికి ఏంజల్ కాస్ట్రో స్పెయిన్ దేశస్తుడు. పేద రైతు. 1895లో క్యూబాలో మొదటి స్వాతంత్ర్య సమయం ఆరంభమైనప్పుడు స్పెయిన్ సైనికుడిగా ఆయన క్యూబా వచ్చాడు. యుద్ధం ముగిశాక తిరిగి స్పెయిన్ వెళ్లినా ఆయన మనసు క్యూబా మీదే వుండేది. 20వ శతాబ్దం మొదట్లో ఆయన చాలా మందితో కలిసి క్యూబా వలస వచ్చాడు. అక్కడే ఒక చక్కెర మిల్లులో పని చేసేవాడు. కొంతమందిని పోగుచేసి ఓ అమెరికా సంస్థను కాంట్రాక్టు తీసుకుని పని చేయించేవాడు. కష్టపడే తత్వం గల ఆయన కొద్ది రోజుల్లోనే బాగానే ఆస్తులు కూడపెట్టాడు. పొలాలు, కోళ్లు, పందులు, పశువులు అన్నీ వుండేవి. అన్నిటినీ మించి పల్లె వాతావరణం. ఫైడల్ స్వేచ్ఛగా పెరిగేందుకు ఎంతగానో తోడ్పడింది. అక్కడే చిన్ని పాఠశాలలో విద్యాభ్యాసం మొదలైంది. రైతులతోను, సాధారణ ప్రజలతోను కలిసి జీవించే అవకా
శం లభించింది. వారే ఆయన మిత్రులు. అయితే ఆ తర్వాత కుటుంబానికి దూరంగా సంపన్నుల పిల్లలు చదివే మత విద్యా సంస్థల్లో చదువుకున్నాడు. తండ్రికి లేదు కానీ తల్లికి మాత్రం మత విశ్వాసాలుండేవి. క్యాథలిక్ విద్యాసంస్థల్లో చదువుకున్నా ఫైడల్‌ను మత భావాలు



చిన్నతనంలో...

ఆకట్టుకోలేకపోయేవి. ఆరోజుల్లో మత విశ్వాసాలు లేనివారు సైతం బాప్టిజం పుచ్చుకోవడం ముఖ్యమైన ఉత్సవంగా వుండేది. తండ్రి అనంతరం బిడ్డ బాధ్యతలు చూసుకునేందుకు గాడ్‌ఫాదర్‌ని ఎంపిక చేసుకునేవారు. శాండియాగో డి క్యూబాకు చెందిన లక్షాధికారిని గాడ్‌ఫాదర్‌గా ఎంచుకున్నారు. అలా అయినవారికి దూరంగా చదువు కోసం శాండియాగో వెళ్లాల్సి వచ్చింది. అక్కడ రెండు స్కూళ్లలో చదవాల్సి వచ్చింది. పైగా బోలెడన్ని ఆంక్షలు. బిగ్గరగా మాట్లాడకూడదు. పరుష పదాలు ఉపయోగించకూడదనేవి చాలా చిన్న నిబంధనలు. ఇన్నిటి మధ్య ఊపిరి తీసుకోవడం కూడా కష్టంగా అనిపించింది చిన్నారి కాస్ట్రోకు. తన మీద ఏదైనా బలవంతంగా రుద్దినా, ఒత్తిడి చేసినా తిరగబడాలన్న కాంక్ష బలంగా వుండేది. అందుకే కావాలనే నిబంధనలను అతిక్రమించి బోర్డింగ్ స్కూల్లో పడ్డాడు. ఇది ఆయన తొలి తిరుగుబాటు అనుకోవచ్చు. అక్కడ ఇష్టమైన స్వేచ్ఛ, చదువు, ఆటలు లభించడంతో హాయిగా వుండేది. ఆ తర్వాత తండ్రి స్నేహితుడి ఇంట్లో వుంటూ డొలరస్ కాలేజీలో చేరాడు. అప్పుడు ఏడవ తరగతిలో వున్నాడు ఫైడల్. దానికి ఏడాది ముందు నుంచే చదువులో చురుగ్గా మంచి ర్యాంకులు తెచ్చుకోవడం మొదలెట్టాడు. అయినా సరే క్రీడల పట్ల అమితాసక్తి కనబరిచేవాడు. పర్వతారోహణ, బేస్‌బాల్, బాస్కెట్ బాల్, ట్రాక్ అండ్ ఫీల్డ్, స్కేటింగ్ వంటివి ఎంతో యిష్టంగా ఆడేవాడు. అన్వేషణ యాత్రల్లో చురుగ్గా పాల్గొనేవాడు. అన్ని సబ్జెక్టులను పాఠ్యపుస్తకాలు చదవడం ద్వారానే అవగాహన పెంచుకునేవాడు. అయితే ఆటల్లో పడి పరీక్షల ముందు రోజుల్లో మాత్రమే చదివేవాడు. అయినాసరే తరగతిలో ఎప్పుడూ చురుగ్గా వుండే విద్యార్థుల కంటే మంచి గ్రేడ్లు సంపాదించేవాడు. 1945లో బెలెన్ కాలేజీ నుంచి స్కూలు విద్య పూర్తి చేసుకున్నాడు. 1950లో హవానా యూనివర్సిటీలో లా పట్టా పుచ్చుకున్నాడు. ఇక్కడే ఆయన జీవితానికి సంబంధించిన ఎన్నో ముఖ్యమైన విషయాలను నేర్చుకున్నాడు. ఈ యుగానికి, కాలానికి చెందిన మహత్తర భావాలను అక్కడే తెలుసుకున్నాడు. అక్కడే ఒక విప్లవకారుడిగా, మార్టి భక్తుడిగా మారాడు. ప్రొఫెసర్ డిలియో రాజకీయ అర్థశాస్త్రంపై ఉపన్యాసాలు విని మొదట ఊహాజనిత సోషలిస్టుగాను, తర్వాత సోషలిస్టుగాను మారాడు. బాటిస్టా పాలనలో క్యూబాలో చీకటి రోజులు మొదలయ్యాయి. అమెరికా మద్దతుతో



FIDEL CASTRO RUZ

కొనసాగుతున్న నియంతృత్వానికి వ్యతిరేకంగా...ఓ గెరిల్లాగా, విప్లవకారుడిగా ఫైడల్ కాస్ట్రో సాగించిన పోరాటం, చేసిన తిరుగుబాట్లు, సాయుధ పోరాటాలు, అనుభవించిన జైలుశిక్షలు, సాధించిన విజయాలు అన్నీ వర్తమాన చారిత్రిక ఘటనలే. దేనికదే రోమాంచిత సాహస గాథే అయినా గ్రాన్మా నౌకలో 81 మంది పోరాట యోధులతో కాస్ట్రో చేసిన గెరిల్లా సాయుధ పోరాటం నేటికీ ఉత్తేజభరితమే. ఈ పోరాటాన్ని రెండేళ్లపాటు క్యూబా అంతా విస్తరింపచేయడంతో బాటిస్టా తోక ముడుచుకుని పారిపోక తప్పలేదు. కాస్ట్రో పిలుపు మేరకు లక్షలాది మంది సార్వత్రిక సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారు. దాంతో విప్లవం విజయవంతమై ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు ఫైడల్ కాస్ట్రో. అలా అమెరికా రెక్కల కింద నిలబడి

చదువరి

అసలు ఆయనకు చదవడానికి ఎక్కడ తీరిక వుంటుంది? అంటూ ప్రత్యర్థులు కాస్ట్రో మీద దాడి చేసేవారు. అయితే పనిలో ఎంత తీరిక లేకున్నా తన గదిలో అభిరుచికి తగ్గట్టుగా అనేక రకాల పుస్తకాలు వుండేవి. నీటిలో మొక్కల్ని ఎలా పెంచాలో చెప్పే హైడ్రోపోనిక్స్ నుంచి రొమాంటిక్ నవలల వరకు అన్నీ వుంటాయి. ఇవి ఆయన విస్తృతమైన అభిరుచికి అద్దం పట్టేవి. ఇవి కాక రాత్రి ప్రయాణ సమయాలను వృథా చేయకుండా తను వాడే వాహనాల్లో లైటింగ్ ఏర్పాటు చేసుకునేవాడు. చాలా సందర్భాలలో ఆయన తెల్లవారుజామున ఒక పుస్తకాన్ని తనతో తీసుకెళ్లి ఉదయానికల్లా దానిమీద వ్యాఖ్యానించేవాడు. వైద్య గ్రంథాలు మొదలుకొని సాహిత్య, చరిత్ర, అర్థ శాస్త్ర గ్రంథాల వరకు అన్నీ చదివేవాడు.

ప్రాణమిత్రుడు చేగువేరాతో...



బాస్కెట్ బాల్ ఆడుతూ..

కమ్యూనిస్టు క్యూబా రూపశిల్పిగా చరిత్రలో నిల్చిపోయాడు. ఈ క్రమంలో విప్లవయోధుడు కాస్ట్రోను నడిపించిన అంశాలెన్నో. ఆయనలోని ప్రత్యేకతలు మరెన్నో.

మార్గం చూపిన పుస్తకాలు

అప్పటికి ఫైడల్‌కు ఒక సిద్ధాంతం అంటూ ఏదీ లేదు. సామ్రాజ్యవాదం పట్ల ఒక స్పష్టత ఏమీ లేదు. అంతెందుకు! ఒక అడవిలో జన్మించిన చిన్న జంతువు మాదిరిగా వుండేవాడినని ఆయనే ఓసారి స్వయంగా చెప్పుకున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో లెనిన్ రాసిన 'రాజ్యము-విప్లవం', 'సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యున్నత దశ' అన్న రెండు బ్రహ్మాండమైన గ్రంథాలు ఆయన చదివారు. దాంతో ఆ అడవికి సంబంధించిన మ్యాప్ ఆయనకు లభించినట్లయింది. ఆ అడవి భౌగోళిక స్థితి గురించి పూర్తిగా బోధపడడమే కాక మార్గం సుగమమైంది. ఏ పార్టీ సభ్యుడు కాని, కమ్యూనిస్టు కాని, సోషలిస్టు కాని, తీవ్రవాది కాని తనకు సిద్ధాంత బోధ చేయలేదని ఆయన ఎప్పుడూ చెప్పుకునేవారు. అయితే ఆయనపై ప్రధానంగా రాజకీయ ప్రభావం చూపింది క్యూబా విప్లవ వీరుడు జోస్ మార్టి, కారల్ మార్క్స్, లెనిన్ రచనలు మాత్రమే.

సుదీర్ఘ సంభాషణలు...

కాస్ట్రోకు సంభాషణ ఒక వ్యసనం లాంటిది. అంతటి వ్యసనం కలిగిన మరొకరిని కనిపెట్టడం చాలా కష్టం. ఒక సాధారణ సంభాషణకు ఆయనకు 3 గంటలు కావాలి. ఆయన ప్రసంగం వినీవినపడనట్లు మొదలవుతుంది. ఆగి ఆగి సాగుతుంది. అది నిర్దిష్ట క్రమంలో కూడా వుండదు. అలా అలా ముందుకు సాగుతూ ప్రసంగం పట్టు సంపాదిస్తుంది. జూలు విదిల్చిన సింహంలా ఆయన విజృంభించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసేవారు. ప్రేక్షకులకు ఆయనకు మధ్య ఒక రకమైన అనుబంధం ఏర్పడేది. ఈ రకమైన ఉత్కంఠ ప్రసంగం ముగిసే వరకు కొనసాగేది. ఐక్యరాజ్యసమితిలో 4 గంటల, 29 నిమిషాలు ఉపన్యసించి (1960, సెప్టెంబర్ 29) గిన్నిస్ రికార్డు సృష్టించారు. క్యూబన్ కమ్యూనిస్టు పార్టీ మూడవ కాంగ్రెస్ జరిగినప్పుడు (1986) ఏకబిగిన 7 గంటల 10 నిమిషాలు మాట్లాడి ప్రపంచాన్నే నిర్ఘాంత పరిచారు. ఆయన ప్రసంగంలో రెండు అంశాలు ఆకట్టుకుంటాయి. ఒకటి శ్రోతలను కట్టిపడేసే బ్రహ్మాండమైన శక్తి, రెండు ఆయన బలహీనమైన స్వరం. ఆయన గొంతు బొంగురుగా వుంటుంది. కొన్ని సమయాల్లో అది గుసగుసలాడుతున్నట్టుగా వుంటుంది. బొంగురు గొంతుతో అమెజాన్ నదిలాగా అనంతంగా సాగిపోయే ఆ ప్రసంగాన్ని వింటున్న ఓ డాక్టరు ఐదేళ్లలో కాస్ట్రో గొంతు పడిపోతుందని



బేస్‌బాల్ ఫీల్డ్‌లో..

చెప్పాడు కూడా. తర్వాత కొద్ది కాలానికి అదే జరిగింది. అయితే మళ్లా ఎన్నడూ అలా జరగలేదు. ఆయన మాట్లాడడం ద్వారానే సేద తీర్చుకునేవారు.

నిరంతర సమాచార సేకర్త

ఒక ఫ్యాక్టరీ నుంచి ఉత్పత్తుల్లా ఆయన నోటి నుంచి మాటలు వెలువడుతూనే వుండేవి. అలాంటి మాటల మిల్లు నిరంతరాయంగా పని చేయాలంటే ఆ స్థాయిలో దానికి సమాచారం వుండాలి. అందుకు సహకరించే గొప్ప సాధనం ఆయన జ్ఞాపకశక్తి. తన ప్రసంగాలు, సంభాషణల్లో దానిని మనం నమ్మలేనంత వేగంగా వినియోగించేవారు. నిద్ర లేచిన దగ్గర నుంచే సమాచార సేకరణ మొదలెడతారు. 200 పేజీలకు తగ్గని వార్తలతో ఆయన ఉదయపు ఫలహారం ముగిసేది. రోజువారీ పనిలో వున్నప్పుడు సైతం ఎక్కడ వున్నా, ఎక్కడికి వెళ్లినా సమాచారం ఆయనను అనుసరించి చేరుతుండేది. రోజుకు 50 డాక్యుమెంట్లను అధ్యయనం చేసేవాడినని (అధ్యక్ష బాధ్యతల్లో వున్నప్పుడు) ఫైడల్ ఓసారి స్వయంగా చెప్పుకున్నారు. ఇవికాక ఆయనను కలుసుకోవడానికి వచ్చేవారి దగ్గర లభించే ఆసక్తికర సమాచారం కూడా ఇక్కడ జత చేయాలి. దాంతో ప్రతి సందర్భానికి తగ్గ భాష ఆయన దగ్గర వుండేది. కార్మికులైనా, సైంటిస్టులైనా, రచయితలైనా, విదేశీ సందర్శకులైనా, రాజకీయవేత్తలైనా, విద్యార్థులైనా, రైతులైనా ... ఎవరికి తగిన భాషలో ఆయన వారితో మాట్లాడతారు. ప్రతివారితోనూ వారి స్థాయికి తగిన రీతిలో సంభాషించేవారు. ఆయన దగ్గరున్న అపారమైన, వైవిధ్యభరితమైన సమాచారం అలాంటి వీలు కల్పించేది. అలా తేలిగ్గా ఎదుటివారితో మమేకమైపోయే చొరవ ఆయన సొంతం.

పని రాక్షసుడు

ఆయన ఆఫీసులో కూర్చుని పనిచేసుకునే నాయకుడు కాదు. సమస్యలు ఎక్కడుంటే అక్కడికే ఆయన వెళ్తారు. ఏ ప్రత్యేకతా లేని సాదాసీదా కారులో హవానా వీధుల్లో ప్రయాణించేవారు. ఆ కార్ల వెంట రొద చేసే మోటారు వాహనాలు అసలే వుండేవి కావు. పైగా ఆయన ప్రయాణానికి ఒక సమయం అంటూ వుండేది కాదు. ఎప్పుడంటే అప్పుడే. తెల్లవారుజామున కూడా బయలుదేరిపోయేవాడు. దాంతో ఆయన అరాచకవాది అని, నిద్రలేమి వ్యాధితో బాధపడే వాడని, ఒంటరిగా ఏ టైమ్‌లోనైనా ఎక్కడికైనా వెళ్లిపోయేవాడని చెప్పుకునేవారు. విప్లవం విజయవంతమైన తొలిరోజుల్లో ...కచ్చితంగా చెప్పుకోవాలంటే 15 ఏళ్లపాటు ఆయనకు ఒక ఇల్లంటూ లేదు. ఒక స్థిరమైన ఆఫీసు కూడా లేదు.

ఐస్ స్కేటింగ్ చేస్తూ..

రాత్రింబగళ్లు పనిచేసేవాడు. అలసటగా అనిపించినప్పుడు కునుకు తీసేవాడు. ఆ తర్వాతి కాలంలో 6 గంటల పాటు నిద్ర పోవడం అలవాటు చేసుకున్నారు. అయితే అది ఎప్పుడనేది మాత్రం ఎవరూ చెప్పలేకపోయేవారు. ఎందుకంటే ఆయనకే తెలీదు కాబట్టి.

పార్టీలు గిట్టవు

ప్రయివేటు పార్టీలు ఫైడెల్ స్వభావానికే విరుద్ధమైనవి. డాన్స్‌చేయని, పాట పాడని అతి అరుదైన క్యూబన్లలో ఆయన ఒకరు. ఏదైనా పార్టీలో ఆయన అడుగెట్టిన మరుక్షణమే అక్కడి వాతావరణం ఒక్కసారిగా మారిపోయేది. అనివార్యంగా అక్కడి డాన్స్ ఆగిపోయేది. (కాకపోతే ఆయన కూడా ఆ విషయాన్ని గుర్తించేవారు కాదేమో!). వెంటనే ప్రారంభమయ్యే సంభాషణ వినడానికి అంతా చుట్టూ మూగేవారు.

సమస్య అంతు చూడాల్సిందే

రాజకీయవేత్తగా ఏదైనా సమస్యను పట్టుకుంటే దాని అంతు చూసే వరకు నిద్రపోయేవాడు కాదు కాస్ట్రో. ఆ సమస్యకు ఎన్ని కోణాలుంటే అన్నిటిని అధ్యయనం చేసి నిర్ధారణకు వచ్చేవాడు. క్లిష్టమైన, కష్టమైన ప్రశ్నలు వేసుకుంటూ వాటికి సమాధానాలు రాబట్టుకుంటూ అంతిమ నిర్ధారణవైపు సాగిపోయేవారు. ఆయనతో సన్నిహితంగా సంభాషించేవారికి సమస్య పిండ దశ నుంచి ఆ తర్వాత కొన్ని నెలల వరకు అది ఆయన సంభాషణల్లో అభివృద్ధి చెందుతుండడాన్ని గమనించే అవకాశం కలిగేది. అది తుది రూపం తీసుకున్నాకనే ఆయన ఉపన్యాసాల ద్వారా బయటకు వచ్చేది. లాటిన్ అమెరికా దేశాల విదేశీ రుణ సమస్య అలాగే జరిగింది. చిన్న లెక్క మాదిరిగా ఆయన చేసిన ప్రస్తావన ఆ తర్వాత ఆ దేశాల ఆర్థిక వ్యవస్థలపై ఎలా వుంటుంది? రాజకీయ సామాజిక అంశాలపై ఎలా వుంటుంది? అంతర్జాతీయ సంబంధాలపై ఎలాంటి నిర్ణయాత్మక ప్రభావం చూపుతుంది? వంటి అనేక విషయాల్ని పలు కోణాల్లో చర్చ చేసేందుకు ఒక సభను నిర్వహించారు. అలా ఆ అంశంపై ఇక అధ్యయనం చేయాల్సిందేమీ లేనప్పుడు ఆ అధ్యయన చక్రం ముగిసినట్టుగా భావించేవారు.

అన్నింటికీ జవాబులు

క్యూబా వెళ్లిన ప్రతి ఒక్క జర్నలిస్టూ కాస్ట్రో ఇంటర్వ్యూ తీసుకోవాలని ఉవ్విళ్లూరేవారనడంలో అతిశయోక్తి లేదు. ఆ అవకాశాన్ని చేజిక్కించుకోవడం కోసం హవానాలో కొన్ని మాసాల పాటు ఎదురుచూసేవారట. అయితే అవకాశం లభించిన వారు మాత్రం ఆయనను ఏ ప్రశ్నయినా వేసే స్వేచ్ఛను కలిగించేవారు. ఆ ఇంటర్వ్యూ ఒక్కోసారి అనేక గంటలపాటు కూడా సాగేది. ఊహించని ప్రశ్నలకు, కష్టమైన ప్రశ్నలకు సైతం ఎంతో ఓపిగ్గా సమాధానాలు చెప్పేవారు. సంభాషణలో వుండే నైశిత్యం, వేగాలను బట్టి గంటల తరబడి కొనసాగేది. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పను అని మాత్రం అనేవారు కాదు. ఎంత రెచ్చగొట్టే ప్రశ్నకైనా నిగ్రహాన్ని కోల్పోకుండా బదులిచ్చేవాడీ విప్లవ యోధుడు కాస్ట్రో.

ఈ యోధుణ్ణి కొందరు అమితంగా ప్రేమిస్తే... మరి కొందరు అంతకంటే ఎక్కువగా ద్వేషించారు. మరణానంతరం సైతం ద్వేషించే వారు అదే స్థాయిలో ద్వేషిస్తుంటే ... ప్రేమించే వాళ్లు మాత్రం అంతకంటే ఎక్కువగా ప్రేమిస్తున్నారు. ఇదేనేమో అసలైన మనిషికి సిసలైన నిబద్ధత. ✦

రచయితగా పుట్టాలని...

మరు జన్మల మీద నమ్మకాలు లేకపోయినా ఓసారి మాటల్లో 'వచ్చే జన్మలో రచయితగా పుట్టాలని వుంది' అన్నారని పత్రికల కథనాలు వండివార్చాయి. నిజానికి ఆయన బాగానే రాసేవారు. రాయడంలో ఆనందం పొందేవారు. కారులో ప్రయాణిస్తూ కూడా మనసులో మెదిలిన విషయాన్ని నోట్‌పుస్తకంలో పెట్టేవారు. ఒక్కోసారి వ్యక్తిగత లేఖలు కూడా రాసేవారు. అయితే బాగా చిన్న అక్షరాలు కావడాన ఆయన దస్తూరిని అర్థం చేసుకోవడం కొంచెం కష్టంగా వుండేది. మొదటిసారి చూసినప్పుడు స్కూలు పిల్లల రాత మాదిరిగా అనిపించేది. అయితే రాతలో వృత్తిపరమైన రాతగాడు తీసుకునే జాగ్రత్తలు తీసుకునేవాడు. ఒకేపదాన్ని పలుమార్లు సరిచేసేవాడు. కొట్టివేసేవాడు. మార్జిన్‌లో మరో మాట రాసే ప్రయత్నం చేసేవాడు. ఒక్కమాట కోసం కొన్ని రోజులపాటు అన్వేషించిన సందర్భాలు కూడా వుండేవట. అందుకోసం తన చుట్టుపక్కలవారిని కూడా సంప్రదించేవాడన్నది సన్నిహితుల కథనం. కొన్ని సందర్భాలలో తన ప్రసంగాన్ని టైపిస్టు తప్పుగా చేస్తే జేబులోంచి పెన్ను తీసి దాన్ని సరిచేశాక కానీ తిరిగి ఆరంభించేవారు కాదు. అంత కచ్చితంగా వుండేవారు.

తేలే హాస్టళ్లు



పాడైపోయిన నౌక కంటెయినర్లని రీసైకిల్ చేసి లోహాన్ని కరిగించి మరో అక్కరకు వాడతారు. కానీ 'అర్బన్ రిగ్గర్' అనే డెన్మార్క్ ఆర్కిటెక్ట్ కంపెనీ మాత్రం వాటిని చక్కగా మడిచి విద్యార్థుల నివాస గదులుగా మారుస్తోంది. అది కూడా సముద్రంలో తేలే గృహ సముదాయాల్లా. మన సినిమాల్లో చూస్తున్నట్లు విశాఖ పట్నం పోర్ట్ పక్కన పాత కంటెయినర్లలో విలన్ డెన్‌లులా ఉండవివి. విద్యార్థులు హాయిగా చదువుకోడానికి, విశ్రాంతి తీసుకోడానికి ఇంకా చెప్పాలంటే సముద్రాన్ని చూస్తూ సేద తీరడానికి అనుకూలంగా వీటిని మలిచారు. అతి తక్కువ అద్దెకు వీటినిస్తూ బడుగు విద్యార్థులకు కాస్త వెసులుబాటు కల్పిస్తున్నారు. 'కంటెయినర్ డార్మ్స్'గా పిలిచే ఈ ఓ రకం హాస్టళ్లను కోపెన్‌హాగెన్‌లో ప్రస్తుతానికి ఏర్పాటుచేశారు. ఈ ఆలోచన ఎలా తట్టిందంటే అర్బన్ రిగ్గర్ సంస్థ వ్యవస్థాపకుడు తన కొడుకుని విశ్వవిద్యాలయంలో చదివించడానికి పంపాడు. కానీ అక్కడ హాస్టళ్ల అద్దె చదువు కన్నా ఎక్కువవడంతో పరిష్కారాన్ని ఆలోచించాడు. అలా తన కొడుక్కే కాదు మిగతా వారికి కూడా ఉపయోగపడేలా డిజైనర్ల సాయం కోరాడు. కోపెన్‌హాగెన్‌యే కాదు చాలావరకు నగరాలు సముద్రాల వొడ్డున ఉండటం, అక్కడే పెద్ద విద్యాసంస్థలున్న విషయాన్ని గమనించి సముద్రంలో తేలే కంటెయినర్ అపార్ట్‌మెంట్లను రూపొందించారు. ప్రస్తుతానికి 240 అపార్ట్‌మెంట్‌లు వాడుకలోకి వచ్చాయి. స్వీడెన్‌కు కూడా వీటిని తయారుచేసిస్తారట. రానున్న పదేళ్లలో 30 దేశాల్లో 18 వేల అపార్ట్‌మెంట్ల వరకు కట్టి అద్దెకివ్వాలని ప్లాన్ వేశారు. చూడాలి మరి ఇది వట్టి వ్యాపారమో అవుతుందో లేదో..!

వంద అలెర్జీలు



దుమ్ము పడకుంటే డస్ట్ అలెర్జీ. తిండి పడకుంటే ఫుడ్ అలెర్జీ. మరి యోహాన్నా వాట్కిన్స్ గురించి మాట్లాడితే అలెర్జీ అనే పదమే అలెర్జీగా అనిపిస్తుంది. 29 ఏళ్ల ఈ అమెరికన్ యువతికి అన్నీ అనలేం కానీ అనేకానేక రకాల అలెర్జీలున్నాయి. ఎన్ని మందులేసుకున్నా వాటి సంఖ్య వందలేస్తుంది. అందుకే ఓ ప్రత్యేక గదిని కట్టేసి సేఫ్ జోన్‌లో ఉంచుతున్నాడు భర్త స్కాట్. ఇద్దరూ టీచర్లే. పెళ్లయిన మూడేళ్లకు ఓసారి ఏదో తిన్నప్పుడు యోహాన్నాకు ఇబ్బంది కలిగిందట. సరే, ఆ వంటకాన్ని మళ్లీ ముట్టుకోకూడదనుకుంటే మిగతావి కూడా అలెర్జీ కలిగించాయట. 2015లో పరీక్షలు చేస్తే మాస్ట్ సెల్ యాక్టివేషన్ సిండ్రోమ్ (ఎంసిఎస్) ఉందని తేలింది. ఇదో జన్యుపర వ్యాధి. తేలిగ్గా తీసుకుంటే ప్రాణం పోతుంది. మాస్ట్ సెల్స్ మన వ్యాధి నిరోధక వ్యవస్థకు ఎలా స్పందించాలనే రసాయనాల్ని విడుదల చేస్తుంటాయి. ఈ వ్యాధి ఉన్నవారికి మాస్ట్ సెల్స్ తప్పు సమయంలో తప్పు రసాయనాల్ని తప్పు చోటుకు పంపి అనాఫైలాక్సిస్ రియాక్షన్ కలిగిస్తాయి. దీన్ని 9 ఏళ్ల క్రితమే కనుక్కోవడంతో ఇంకా సరైన చికిత్స అందుబాటులోకి రాలేదు. కేవలం 1-15 శాతం మధ్య ప్రపంచ జనాభాకు ఈ సమస్య ఉందని, అయితే అంత తీవ్ర స్థాయిలో ప్రతి ఒక్కరికీ లేదని ఓ లెక్క. యోహాన్నాకు మాత్రం ఈ సమస్య చాలా తీవ్రం. సెంట్లు మిగతావే కాదు మనుషుల వాసన కూడా పడటం లేదు. అందుకే భర్త ముఖాముఖి కాకుండా స్కైప్ ద్వారా మాట్లాడుతుంటాడు. ఆమె కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. వీరి బంధానికి మాత్రం ఈ వింత జబ్బు అలెర్జీ కలిగించలేదు.

వింత లోకం

రోదసి జీవితం మార్చేయాలి



అంగారకుడిపైకి మనిషిని పంపేందుకు నాసా ప్రయత్నాలు మొదలెట్టేసింది. మంచి విషయమే కానీ ఓ పాత విషయం ఇంకా ఇబ్బందిపెడుతూనే ఉంది. అదేంటంటే రైళ్లు, విమానాల్లోలా టాయిలెట్ల హాయిగా ఉపయోగించడానికి ఉండదు. ఇక స్పేస్ స్యూట్ వేసుకుంటే వ్యోమగాముల కష్టం మరింత ఎక్కువ. ప్రస్తుతానికి చిన్నపిల్లల్లా డైపర్లు వాడుతున్నా ఎక్కువ సేపు అలా ఉంటే ఇన్ఫెక్షన్లు సోకే ప్రమాదం. అసలు నాసా లాంటి అంతరిక్ష శాస్త్ర పరిశోధన సంస్థలు సాంకేతిక విషయంలో చాలాచాలా ముందుంటాయి. ఆ ఒక్క విషయంలో తప్ప మిగతా వాటిల్లో మనం జేమ్స్‌బాండ్ సినిమా చూస్తున్నట్టు పరికరాల్ని, వస్తువుల్ని వాడేస్తుంటారు. మరి ఆ ఒక్కటి తప్ప... ఎందుకంటే రోదసిలో గ్రావిటీ అతి తక్కువ. అక్కడ వాయువులు, ద్రవాలు, ఘనాలన్నీ తేలుతూ ఉంటాయి. ఇదో సమస్య. క్యాబిన్లను డీకంప్రెస్ చేసేపుడు, స్పేస్ వాక్‌లకు వెళ్లేపుడు కొన్ని సందర్భాల్లో రోజులు రోజులు స్పేస్ స్యూట్‌ల్లోనే ఉండిపోవాలి. అందుకే ఈ సమస్యకు చక్కటి పరిష్కారం చూపాలని ప్రపంచాన్ని కోరుతోంది నాసా. 'ది స్పేస్ పూప్ చాలెంజ్' అని దానికో పేరు పెట్టి డిసెంబర్ 20 వరకు ఐడియాలు తీసుకుంటుందట. అయితే రూపొందించాల్సిన వ్యవస్థ 3, 4 గ్రావిటీ పాయింట్లను కూడా తట్టుకునే విధంగా, తేలిగ్గాను కేవలం 5 నిమిషాల్లో స్పేస్ స్యూట్‌లో కలిపేసి 144 గంటల పాటు చేతి శ్రమ లేకుండా వాడుకునేలా వ్యవస్థ పనితీరు ఉండాలి. ఇంకా మరెన్నో జాగ్రత్తల్ని, వివరాల్ని, నియమాల్ని, నిబంధనల్ని వెబ్‌సైట్‌లో ఉంచింది. దీని కోసం ఈ పాటికే కొన్ని పెద్ద పెద్ద సంస్థలు డిజైన్ల తయారీలో తనమునకలవుతున్నాయి. మీ దగ్గరా ఐడియా ఉంటే చెప్పేయండి. ఉపయోగపడితే అటుఇటుగా 20 లక్షల రూపాయల ప్రైజ్ మనీ వస్తుంది. ఈ ఐడియా మాత్రం కచ్చితంగా వ్యోమగాముల (రోదసి) జీవితాన్ని మార్చేస్తుంది.

ప్రభావితం చేసేస్తారు



పట్టుదల, కృషి ఉంటే విజయం మన సొంతమే అంటున్నారు ఇద్దరు మహిళలు. వారి విజయ గాథలతో ప్రపంచాన్నే ప్రభావితం చేశారు. మారుమూల కుగ్రామంలో పుట్టి వెబ్ డెవలపర్ కావాలనే లక్ష్యం ఒకరిదైతే, ప్రపంచంలోనే అగ్రశ్రేణి ట్రాక్టర్ల కంపెనీని అభివృద్ధి చేయాలనే తపన మరొకరిది. వీరిద్దరి ప్రయాణం ఎంతవరకూ వెళ్లిందంటే.. బీబీసీ అతి ప్రభావశీలురైనా మహిళల జాబితాలో చేరేంత వరకూ. భారత్ నుంచి ఎంపికైన ఐదుగురిలో ప్రత్యేకంగా ఉంటుంది గౌరీ చింద‌ార్కర్, మల్లికా శ్రీనివాసన్‌ల గమ్యం.

అది మహారాష్ట్రలోని మారుమూల కుగ్రామం. ఆ ఊరిలో స్కూలు ఉండటమే గొప్ప. అతి తక్కువ సదుపాయాలున్న ఆ ఊరిలో కంప్యూటర్, ఇంటర్నెట్ అనే పదాలు వినడమే తప్ప చూసిన దాఖలాలు లేవు. ప్రపంచ పోకడ తెలియని ఆ స్కూలు పిల్లలకు పాత పద్ధతి చదువులే తెలుసు. ఒక్కసారిగా 2009లో సోల్ (సెల్ఫ్–ఆర్గనైజ్డ్ లెర్నింగ్ ఎన్విరాన్‌మెంట్) ద్వారా ఇంటరాక్టివ్ పద్ధతి ఆరంభం కావడం ఆనందంతో గుండె ఆగినంత పనైంది 7వ తరగతి చదువుతున్న గౌరీ చింద‌ార్కర్‌కు. ఆమెకప్పుడు 13 సంవత్సరాలు. సోల్ కోసం స్కూలు గోడలంతా అద్దాలు బిగించిన ప్రత్యేకమైన ప్రయోగశాల నిర్మించారు. చకచకా కంప్యూటర్లను బిగించారు. అన్నింటికీ ఇంటర్నెట్ సదుపాయం పెట్టారు. పిల్లలందరూ ఒకేచోట కూర్చుని సోల్ విద్యనభ్యసించడానికి కొంత విశాలమైన స్థలం కేటాయించారు. ఒకప్పుడు సోల్ ఇప్పుడు స్కూల్ ఇన్ క్లౌడ్. నల్ల బోర్డుల మీద రాతలను చదివే పిల్లలు ఒక్కసారిగా కంప్యూటర్ చదువు చూసి హుషారెత్తిపోయారు. సోల్‌కు గురువులతో పనిలేదు. అన్నీ స్కైప్ పాఠాలే. అంటే ఇంటర్నెట్ ద్వారా తరగతులు నిర్వహిస్తారు. దీని ద్వారా పాఠాలు నేర్పించడానికి ప్రభుత్వ అధికారులు, డాక్టర్లు, ఆర్కిటెక్ట్స్, గృహిణులే కాక అమ్మమ్మలూ ఉన్నారు. మొదట్లో వీరికి అర్థం కాదని మాతృభాషైన మరాఠిలోనే విద్యాబోధన ఉండేది. ఇంగ్లీషులో బేసిక్స్, రైమ్స్ వచ్చేవి. అంతకు ముందెన్నడూ వినని, మాట్లాడని కొత్త విషయాలను కూడా ఈ క్లాసు ద్వారా తెలుసుకున్నందున గౌరీలోని భయం పోయింది. వీరందరూ గురువులుగా కాక మంచి స్నేహితులుగా మారడంతో ఎన్నో విషయాలను స్వేచ్ఛగా నేర్చుకోగలిగింది. ఇంటర్నెట్ సహాయంతో ప్రపంచంలోని దూర ప్రాంతాల వారితో ఇట్టే కలిసిపోయింది గౌరీ. ఆ విధానంలో చదివిన తొలి దేశీ విద్యార్థిని గౌరీ. గౌరీ ఉదయం 6:30కే స్కూలుకి వెళ్లేది. ఆ సమయంలో అమెరికాలోని థామస్ అనే వృద్ధురాలు స్కైప్‌లోకొచ్చి బోధించేది. హాలీడే సమయంలో థామస్ కుటుంబంతో బీచ్‌కి వెళ్లే అలవాటు. కానీ గౌరిలో ఉన్న ఆసక్తిని గమనించిన థామస్ బీచ్ నుండే పాఠాలు చెప్పేది. ఇలా రోజురోజుకీ గౌరీలో ఆసక్తి పెరుగుతూ వచ్చింది. ఈ సోల్ ద్వారా అభ్యాసన కంటే అనుభవం ద్వారానే ఎక్కువగా నేర్చుకోగలిగింది. అన్నీ విషయాలను ప్రాక్టికల్‌గా తెలుసుకునేది. తనకొచ్చిన అనుమానాలకు సమాధానాలను తనే స్వయంగా వెతుక్కొనే ఆలోచనా శక్తిని పెంచుకుంది. ప్రస్తుతం ముంబాయి యూనివర్శిటీలోని కంకావ్లి ఎస్ఎస్‌పిఎమ్ కాలేజీలో కంప్యూటర్ ఇంజినీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ చదువుతోంది గౌరీ. ఇప్పటికీ ఈ–లెర్నింగ్‌ను, స్కూల్ ఇన్ క్లౌడ్స్ విద్యా విధానాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తోంది. ఓ రకంగా ఆమె నూతన విద్యా పద్ధతికి అంబాసిడర్‌లా వ్యవహరిస్తోంది. ఆమె విజయ గాథ చూసి సొంతూరి విద్యార్థుల్నే కాదు మరెన్నో మారుమూల ప్రాంతాల విద్యార్థుల్ని స్కూల్ ఇన్ క్లౌడ్స్‌కు కనెక్ట్ చేసింది.

ట్రాక్టర్ క్వీన్

ట్రాక్టర్లు వివిధ వ్యవసాయ పనిముట్ల పరిశ్రమను విజయవంతంగా నడుపుతోంది మహిళ మల్లికా శ్రీనివాసన్. మల్లికా పారిశ్రామిక వేత్త శివశైలం కూతురు. చిన్నతనం నుంచి నాయకత్వ లక్షణాలు మెండుగా ఉన్న మల్లికా చదువులోనూ తెలివైనదే. మదరాసు విశ్వవిద్యాలయంలో ఎం.ఎ ఎకానమెట్రిక్స్‌లో గోల్డ్ మెడలిస్ట్. పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలో గుర్తింపు పొందిన 125 మంది విద్యార్థులలో మల్లికా ఒకటి. టీవీఎస్ మోటార్ కంపెనీ సిఎమ్‌డీ వేణు శ్రీనివాసన్‌ను పెళ్లాడింది. ఇద్దరు పిల్లల తల్లి అయిన ఆమెకు సొంత కాళ్లపై నిలబడాలన్న కాంక్ష ఉంది. భర్త ముందు తన నిర్ణయాన్ని చెప్పింది. 1986లో టాఫే (ట్రాక్టర్స్ అండ్ ఎక్విప్‌మెంట్ కంపెనీ) కంపెనీకి జనరల్ మేనేజర్ అయింది. కంపెనీ టర్నోవర్‌ను 85 కోట్లకు చేర్చింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం గల సంస్థగా టాఫేను మార్చింది. ఆ సమయంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా వెనకడుగు వేయలేదు. ప్రస్తుతం కంపెనీ ఆదాయాన్ని 1200 కోట్లకు చేర్చింది. ఆమె అహర్నిశలూ కష్టపడి టాఫేని ప్రపంచంలోని మూడో స్థానం, ఇండియాలో 2వ స్థానంలో నిలబెట్టింది. మేటి సీఈవోల్లో ఒకరిగా నిలిచింది. హైదరాబాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఎగ్జిక్యూటివ్ బోర్డ్ మెంబర్‌గా ఉంది. ఆమె విజయగాథ మరెందరో మహిళా ఆంత్రప్రెన్యూర్‌లకు స్ఫూర్తినిస్తోంది.

– కుమారి



ఒంటరిగా..196 దేశాలు

అదో వైల్డ్ డ్రీమ్. మనోళ్ల మాటల్లో పిచ్చి కల. లేకుంటే మరేంటి ఒక అమ్మాయి... ఒంటరిగా... ప్రపంచాన్ని చుట్టేస్తుందా! పిచ్చి బాగా తలకెక్కింది. ఆగండి మిస్టర్..! అది సాహస యాత్ర అని నాకూ తెలుసు. అది నువ్వు చేసినా సాహసమేననీ తెలుసూ. నేను చేస్తే అది పిచ్చి సాహసం ఎలా అవుతుంది. నువ్వు చేస్తే గొప్ప సాహసమని గర్వమెందుకు. అయినా ప్రపంచ యాత్ర చేసేది గర్వం కోసం కాదు ప్రపంచ శాంతి కోసం. ఆ శాంతి రాయబారే 29 ఏళ్ల సాహసి కసాండ్రా డి పికోల్. 'ఎక్స్పెడిషన్ 196' పేరుతో మొదలైన ఈ ప్రపంచయాత్రలో ఇప్పటికే 181 దేశాలను స్పృశించింది. పర్యాటకం ద్వారానే శాంతి అని బలంగా నమ్ముతున్న ఓ అంతర్జాతీయ శాంతి సంస్థ రాయబారిగా పనిచేస్తోందామె. అతి పిన్న వయసులో ఒంటరిగా, వేగంగా భూమండలాన్ని చుట్టొచ్చిన తొలి యువతిగా గిన్నిస్ రికార్డును సొంతం చేసుకోడానికి ఇంకా 15 దేశాల ప్రయాణం మాత్రమే మిగులుంది. ఇంకా నలభై రోజులు మిగిలున్న ఈ ప్రయాణంలో ప్రకృతి పరిరక్షణ సందేశాన్నిస్తూ తన ఆశయాన్ని చేరుకోవాలనే పట్టుదలతో ముందుకుసాగుతోంది.

ఒంటరిగా ఐదారు ఖండాలు దాటి ప్రయాణించాలనుకోవడం ఓ సాహసోపేతమైన ఆలోచన. ప్రపంచం మొత్తం కాలుమోపే ఒక డేర్‌డెవిల్ ఆశయంతో ముందుకు సాగుతోంది కసాండ్రా డి పికోల్. 2009లో తొలిసారిగా తన అన్నతో కలిసి ఒక యూరప్ యాత్ర చేసొచ్చింది. యూరప్‌లోని బెల్జియమ్, నెదర్లాండ్స్, చెక్ రిపబ్లిక్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాలు ఆమెను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ యాత్ర అందించిన స్ఫూర్తితో మధ్య ప్రాచ్య దేశాలతోపాటు, ఆఫ్రికా, దక్షిణ అమెరికా, ఆసియా ఖండాల్లో రెండేళ్లు మరో యాత్రను కొనసాగించింది. కళాశాల తొలి ఏడాది పాఠ్యాంశాల ద్వారా కోస్టారికా, నికరాగువా ప్రాంతాల ప్రాచీన సాంప్రదాయాలతోపాటు అక్కడి పర్యావరణ సమస్యలను తెలుసుకుంది. 18వ ఏట మొదలైన తన యాత్రలో ఏడేళల్లో పాటు నాలుగు ఖండాల్లోని 23 దేశాల్లో పర్యావరణ, అంతరించిపోతున్న జంతుజాతుల విషయంపైనా తన పరిశోధనలు కొనసాగాయి. ఐదు దేశాల్లోని ప్రతిష్టాత్మక కళాశాలల్లో పర్యావరణ పరిరక్షణపై ప్రసంగించింది. సొంత వ్యాపారంతో పాటు డిస్కవరీ చానెల్‌లో 'నేకెడ్ అండ్ ఎఫ్రైడ్' రియాల్టీ షోలో నటించడం ద్వారా సంపాదించిన రూ.1,27,289 మొత్తాన్నీ యాత్రలకు వినియోగించింది. ఈ షోలో ఆదిమ మానవుడు కీకరారణ్యాల్లో ఎలా మనగలిగాడనే ప్రశ్నకు సమాధానంగా అలాంటి పరిస్థితుల్లో పనామా అడవుల్లో కసాండ్రా సాహస యాత్ర చేసింది. అదిచ్చిన ధైర్యం, తెగువ, ఆత్మ విశ్వాసంతో ప్రపంచ యాత్రకు ఓ బ్యాక్‌ప్యాక్‌లోనే సరంజామా సర్దుకుంది. నూలి పోగు లేకుండా అడవిని జయించిన కసాండ్రాకు ప్రపంచయాత్ర పెద్ద విషయంగా అనిపించలేదు. మినిమల్ బడ్జెట్‌లో కొనసాగిన తన యాత్ర విశేషాలన్నీ 'ఎక్స్‌పెడిషన్-196' బ్లాగ్‌లో పొందుపరిచింది. సాధారణంగా అమ్మాయిలు

వంటరి

ప్రయాణాలపై చాలా అపోహల్ని కలిగుంటారు. కసాంద్రా మాత్రం ఒంటరి ప్రయాణాన్ని ఒక గొప్ప అవకాశంగా తీసుకుంది. మనలోని ధైర్య సాహసాలను, శక్తిసామర్థ్యాలు ఇలాంటి ప్రయాణాల ద్వారానే వెలుగులోకొస్తాయనేది తన బలమైన విశ్వాసం.



భద్రంగాను... భయంగాను

ఈ ప్రపంచంలో మహిళలకు భద్రతతోపాటు స్వేచ్ఛగా ప్రయాణించగల నగరాల్లో ఐస్‌ల్యాండ్‌లోని రెక్‌జవిక్ ఒకటి. ఐస్‌ల్యాండ్ నగర రాజధానిగా ఉన్న ఈ ప్రాంతంలో గోల్డెన్ సర్కిల్ వద్ద కార్ డ్రైవ్‌లు, గుల్‌ఫాస్ జలధారలు, పింగ్‌వెల్లిర్ జాతీయ ఉద్యానవనం, వేడి నీటి బుగ్గలని విరజిమ్మే హవుకాదలూర్ ప్రాంతం ఒక్కొక్కటీ ఒక్కో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. రెక్‌జవిక్ నగరం నుంచి ఒక రోజు పర్యటనలో వీటిని వీక్షించొచ్చు. చాలా తక్కువ ధరకే కార్లు అద్దెకు దొరుకుతాయి. కొత్త ప్రదేశమే అయినా వలయాకారంలో ఉన్న చిన్న రోడ్డు మార్గం, కనుచూపు మేరలో నీరు తప్ప మరేమీ కనిపించని గోల్డెన్ సర్కిల్ వద్ద ఒంటరిగా ఓ కార్ డ్రైవ్‌ని చేసింది. ఇక్కడ పార్కింగ్ ప్రదేశాల్లో కార్లని నిశ్చింతగా పార్క్ చేసుకోవచ్చు. తమతో తెచ్చుకున్న విలువైన వస్తువులకు భద్రత లభించడంతోపాటు పర్యాటకులు వివిధ ప్రాంతాల్లో స్వేచ్ఛగా విహరించే అవకాశం లభిస్తుందని కసాంద్రా రాశారు. 'గ్లోబల్ పీస్ ఇండెక్స్' ప్రకారం పర్యాటకులకి భద్రత కల్పిస్తున్న దేశాల్లో మొదటి స్థానంలో నిలిచిందీ నగరం. రెక్‌జవిక్ తర్వాత కసాంద్రాని ఎక్కువగా ఆకట్టుకున్న నగరం తైపీ. చైనాకు తూర్పున 180 కి.మీ. దూరంలో ఉన్న చిన్న ద్వీపం తైవాన్. ఆధునిక నగరాలు, సంప్రదాయ చైనీస్ ఆలయాలు, రిసార్ట్‌లు, ఎత్తైన పర్వత భూభాగాన్ని కలిగిన తైవాన్ ఆర్థిక రాజధాని తైపీ. రాత్రి వేళల్లో రద్దీగా ఉండే మార్కెట్‌లు, నేషనల్ ప్యాలెస్ మ్యూజియం, తైపీ 101, చైనీయుల ఇంపీరియల్ కళలు, 509 మీ. ఎత్తులో వెదురుతో చేసిన ఆకాశ హర్మ్యం తైపీ విశిష్టతకు నిదర్శనంగా నిలుస్తాయి. వీటిని వీక్షించేందుకు యాత్రికులు బృందంగా చేరుకుంటారు. ఏడాది కాలంలో తైవాన్ అణువణువు ఒంటరిగా చుట్టొచ్చింది కసాంద్రా. తైవాన్ వంటకాలని రుచి చూడాలంటే తైపీ నైట్ మార్కెట్‌లను కలియ తిరగాల్సిందే.

అత్యంత ఖరీదైన నగరాల్లో స్విట్జర్ల్యాండ్ ఒకటి. ఎలాంటి అపరిశుభ్రతకీ తావు లేకుండా ఉండే రహదారుల్లో నడక ఆనందాన్ని నింపుతుంది. స్విట్జర్లాండ్‌లో తక్కువ ఖర్చుతో ప్రయాణించడం సాధ్యపడకపోయినా జెర్మట్ ప్రాంతంలో హైకింగ్ మాత్రం పూర్తి ఉచితంగా ఉంటుంది. హైకింగ్‌ను ఒంటరిగా చేసింది. ఓ సెల్ఫి స్టిక్‌తో చిత్రాలు తీస్తూ.. పర్వతాలను చూట్టొచ్చింది. నలుగురితో కలిసి వెళ్లినా బెరుకుగా అనిపించే లోయ ప్రాంతాల్ని కలియ తిరిగింది. విశాలమైన పర్వత ప్రాంతంలో చిన్న పరిమాణంలో ఏర్పరుచు కున్న ఇళ్లు కొన్ని మాత్రమే దర్శనమిస్తాయి. ఇక్కడ ఒంటరిగా బసచేయడంతోపాటు హైకింగ్‌ను పూర్తిచేసింది. స్విస్‌లో కసాంద్రా మనసు దోచుకున్న మరో ప్రదేశం సూపర్‌ట్రీ గ్రోవ్. 25–50 మీ. పొడవున పెద్ద పందిళ్లని తలపించే ఈ నిలువెత్తు తోటలు కెనోపీలతో ఉంటాయి. ఉదయం వేళలో పర్యాటకులకు నీడనిచ్చే సూపర్ ట్రీస్ రాత్రి వేళల్లో గగుర్పరిచే వెలుగులు, చక్కని శబ్దాలతో మరో ప్రపంచాన్ని తలపిస్తాయి. పసిఫిక్, హిందూ మహా సముద్రాల మధ్యనున్న ఆస్ట్రేలియాలో సిడ్నీ ప్రసిద్ధి చెందిన నగరం. పురాతన కట్టడంగానే కాకుండా

ఇక్కడి ఒపేరా హౌస్ బహుళ కళా ప్రదర్శనల కేంద్రంగా పేరొందింది. ఈశాన్య ఆస్ట్రేలియాలో క్వీన్స్‌ల్యాండ్‌ను తీర ప్రాంతంగా కలిగున్న ప్రదేశం ది గ్రేట్ బ్యారియర్ రీఫ్. 2300 కి.మీ మేర పటిష్టమైన పర్యావరణాన్ని కలిగున్న గ్రేట్ బ్యారియర్ రీఫ్ వేలాది రకాల జీవజాతులకు నిలయంగా ఉంటుంది. మలస్కా, స్టార్ ఫిష్, సొరచేపలు వంటి సముద్రజీవుల అత్యంత అరుదైన జాతులని పారదర్శకంగా నీరుండటం వల్ల వీక్షించొచ్చు. ఆస్ట్రేలియాలో మరో ముఖ్య నగరం మెల్‌బోర్న్. ప్రత్యక్ష సంగీత వేదికలు, కేఫ్‌లు, ప్రత్యామ్నాయ ఫ్యాషన్‌కు ఆనవాలుగా ఉంటుంది బ్రన్స్‌విక్ స్ట్రీట్. నగరవీధుల్లో ఎక్కువగా యువత కనిపించే ఈ ప్రాంతానికి హిప్పీ హిప్‌స్టర్స్ ఏరియా అనే పేరు కూడా ఉంది. మెల్బోర్న్ వంటకాల్లో వేపుళ్లు, కాఫీ ఫ్లేవర్‌ని కలిగుండే ఎస్‌ప్రెసో మార్టినీ పానీయాన్ని రుచి చూసేందుకు పర్యాటకులు తపిస్తారు. సముద్ర లోతుల్లోకి చొచ్చుకుపోతూ జల చరాలని స్పృశిస్తూ సాగే స్కూబా డైవింగ్, స్నోర్‌కెలింగ్‌లకు అత్యంత అనువైన ప్రదేశం ఇండోనేషియాలోని గిలి ట్రవ్యాంగన్. ఒంటరి ప్రయాణాలు చేసే యువతకు ఇదో ఫేవరెట్ స్పాట్. ఏడాది పొడవునా సోలో యాత్రికులతో రద్దీగా ఉండే ఈ ప్రాంతానికి కసాంద్రా ఒంటరిగా చేరుకున్నా ఇక్కడి నుంచి తిరుగు ప్రయాణం నాటికి మిత్రులని పోగేసుకుంది. ఏకాంత ప్రదేశంగా ఉండే కొలంబియాలోని ఒట్రెస్ బీచ్‌లో పడవ ప్రయాణం గగుర్పరుస్తుంది. కొత్త జంటలకు హనీమూన్ స్పాట్‌గా పేరొందిన ఈ ప్రదేశంలో ఒంటరి బోటుప్రయాణంతో తన ప్రయాణ అలసటతీర్చుకుంది. స్ట్రీట్ ఆర్ట్ పేరు చెప్పగానే మనకి గుర్తొచ్చేది జెర్మనీలోని బెర్లిన్. రాతి గోడలపై వేసే ఆ చిత్రాలన్నీ స్థానిక కళాకారుల చిత్రకళానైపుణ్యానికి ప్రతిబింబంగా నిలుస్తాయి. అండర్ గ్రౌండ్ మార్గాల్లో చక్కటి రంగుల్లో తీర్చిదిద్దిన ఆ చిత్రాలన్నీ పాదచారులకు కనువిందుచేస్తుంటాయి. నమీబియాలోని స్వకోప్‌ముండ్‌లో ప్రయాణం, వాతావరణం రెండూ ప్రమాదకరంగా ఉంటాయి. యాత్రికుల నుండి అధిక మొత్తంలో డబులు వసూలు చేసే దళారులు, 80–90డి అత్యధిక ఉష్ణోగ్రతల మధ్య ప్రయాణం రెండూ ప్రమాదకరంగా ఉంటాయి. స్వకోప్‌మండ్ ఇసుక తిన్నెల్లో శాండ్‌బోర్డింగ్, న్యూజిల్యాండ్ ఐస్‌స్కేటింగ్, హైకింగ్ లాంటి సాహసాలతోపాటు 181 దేశాల్లోని అభయారణ్యాలు, దట్టమైన అడవుల్లో పర్యటిస్తూ పర్యావరణ పరిరక్షణలోనూ భాగమయింది కెసెన్‌డ్రా. ఎడ్వెన్చర్స్ అండ్ సైన్టిస్ట్ ఫర్ కన్జర్వేషన్ (ఎఎస్‌సి) ఎన్‌జివో సంస్థకు వాలంటీర్‌గా వివిధ దేశాల్లోని నదులు సముద్రాల్లో నీటి శాంపిల్స్‌ను సేకరిస్తోంది. మానవ మనుగడకు పర్యావరణానికి హానికలిగిస్తున్న మైక్రోప్లాస్టిక్స్ ఆ నీటిలో ఎంత శాతం ఉన్నాయో కొలిచేందుకు ఎఎస్‌సికి ఇవి ఎంతో ఉపయోగపడుతున్నాయి. వీటన్నిటినీ తన ఎక్స్‌పెడిషన్ 196 బ్లాగ్‌లో పొందుపరిచారు కసాంద్రా.

– అద్దేపల్లి శర్వాణి

ఊపిరి.. ఊపిరి.. ఊపిరి...

ఊపిరి.. ఊపిరి.. ఊపిరి...
ప్రాణం పోయినా ఊపిరినిస్తోంది విప్లవానికి
ఒకడి ఊపిరి వాడిదీ వీడిదీ...
ద్వీపానిది... దేశానిది... ప్రపంచానిది
ఆ ఊపిరిది బానిస సంకెళ్లు తెగ్గొట్టేపుడు ఖణేల్‌మనే చప్పుడు
ఆ ఊపిరిది విప్లవ తుఫాను గుండెల్లో ఎగదన్నే హోరు
రెవ్వెల్యూషన్ క్యూబా అని గాండ్రించినపుడు సమూహాలు ఊగిన శబ్దం
హాస్టా లా విస్టా అని బల్లను చరిచినపుడు కంపించిన భూమి ధ్వని
ఊపిరి.. ఊపిరి.. ఊపిరి...
ఆయువు తీరినా ఊపిరినిస్తోంది అభ్యుదయానికి
ఒకడి ఊపిరి దానిదీ దీనిదీ...
శోకానిది... ఆవేశానిది... లోకానిది
ఆ ఊపిరి తీసేది కణకణరగిలే అగ్నిని దహించేటి మరిగే రక్తం
ఆ ఊపిరి తీసేది ధన్‌ధన్‌పేలే తూటాని చీల్చేటి బిగిసే కండరం
అంకుల్ శ్యామ్ అని గర్జించినపుడు ఉత్తరం వణికిన శబ్దం
నైన్టీ మైల్ అని సవాల్ చేసినపుడు దక్షిణం కదిలొచ్చిన ధ్వని
ఒకడి ఊపిరి నీకై నాకై మానవత్వానికై
పేదోడిదై బానిసదై కార్మికుడిదై కర్షకుడిదై ప్రజలదై
ప్రాణం పోయినా ఊపిరినిస్తోంది విప్లవానికి
అనంత వాయువుల్లో కలవకుండా... విశాల విశ్వంలో తప్పిపోకుండా...
సామాన్యుడి ఎర్ర జెండాని రెపరెపలాడించే చిరుగాలై..
సామ్రాజ్యవాది కోటల్ని కుప్పకూల్చే తుఫాన్‌గాలై...
ప్రాణం పోసుకుని జీవం మిగిల్చుకుని పేరు ఫైడెల్ అని పిలిపించుకుని...
విప్లవాన్ని బతికించే ఆ ఊపిరి తాకుతోంది

\- జేఎస్పీ

తీరం లోపల

పడవలో నేనూ నా మిత్రుడు గంగపుత్రుడు
పొద్దు పడమర శయ్య మీద వాలిపోయింది
రెక్కలు బరువెక్కిన పక్షులు గూళ్లు వెతుక్కుంటూ
దూర తీరాల మీద నివాసపు నీడల వైపు వెళ్లిపోతూ
నెలవంక కన్ను తెరిచిన నింగి నల్లని జడలో
నక్షత్రాలు అల్లుకున్న నిశీధిని
పగలంతా ఎక్కడ ఆట్లాడుకుందో పిల్లగాలి
చలువచేతుల్లో చల్లటి పాదాల్తో చుట్టూ తిరుగుతూ
ఉప్పెక్కిన దేహాన్ని ఉక్కపోతనీ
పలకరిస్తూ పరామర్శిస్తూ
నిశ్చల నిశబ్ద నీరవం కింద
జలపుష్ప జాతులేవో
తకుక్కున గాల్లోకి ఎగురుతూ
నీటి తెరలకి కంతలేస్తూ గంతులేస్తూ
కంటి లోపల కునుకునీ నిద్రనీ
కనురెప్పలు తినేసి
చూపుల దీపం వెలిగించి చూస్తూ
గగనయాన సమయం కోసం స్వప్నిస్తూ
ఎప్పుడూ
నేల మీద జీవితమేనా మట్టి మీద నడకలేనా
వొట్టి మాటల మాయ వలలేనా
మత్స్య రాజుల మధ్య మీన రాణుల మధ్య
లవణ రాజ్యంలో అలల సింహమెక్కి స్వారీ చేయడం ఇదే....
ఇదొక ఉప్పటి అనుభూతి
గగుర్పొడిచే గొప్ప జీవన స్థితి...
జయించానని మనిషి భ్రమించే
మహాశక్తి సంపన్నమైన ప్రకృతి శక్తి
అర్ధరాత్రిలో ఒడ్డు వైపుకి తెడ్డు వేస్తున్న
నా జాలరి మిత్రుడూ నేనూ
కవి ఒక జాలరి జీవిత నిష్ఠే కవిత్వానికి కావాలి చుక్కాని

\- నన్నపనేని రవి
9963671531

మన హక్కులు

● ప్రపంచ వ్యాప్తంగా కేవలం ఆసియన్ పసిఫిక్ ప్రాంతంలోనే 65.8 శాతం మంది బానిసలుగా పనిచేస్తున్నారు.

● 1948 నుంచి డిసెంబరు10న మానవ హక్కుల దినోత్సవంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి ప్రధానమైన విజయాలలో ఇది ఒకటి.

● ప్రపంచవ్యాప్తంగా సుమారు 2.46 కోట్ల మంది బాల కార్మికులు ఉన్నారు.

● ప్రపంచవ్యాప్తంగా 15 ఏళ్ల లోపు పిల్లలు 4 కోట్ల మంది సమాజ నిర్లక్ష్యానికి గురై వారి హక్కుల్ని కోల్పోయారని ఓ లెక్క

● మానవులకు సంక్రమించే హక్కులు, స్వేచ్ఛకు సంబంధించిన అవగాహన, కార్యక్రమాలు చేస్తుంది ఐరాస. ఇవి అంతర్జాతీయ చట్టం పరిధిలోనూ, జాతీయ స్థాయిలో చట్టబద్ధమైన హక్కులుగానో లభిస్తాయి.

● 2006లో మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సమూలంగా పేదరికాన్ని రూపుమాపాలని పోరాటం చేశారు.

● 2008 డిసెంబర్ 10న 'యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్' (యూడీహెచ్ఆర్) 60వ వార్షికోత్సవం జరిగింది.

● మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని "మనమంతా మన బాధ్యతలను సక్రమంగా, నిజాయితీగా నిర్వహిద్దాం. మన కనీస హక్కుల కోసం పోరాడుదాం. బతుకు, బతకనివ్వు అనే సిద్ధాంతాన్ని నమ్ముదాం." అనేది ఈ ఏడాది నినాదం.

● ప్రపంచవ్యాప్తంగా సుమారు 2.7 కోట్ల మంది మానవ అక్రమ రవాణా బారినపడి బానిసలుగా ఉన్నారు.

● స్వర్ణోత్సవాల సందర్భంగా 1998లో మాల్దోవా మానవ హక్కుల దినోత్సవంపై ఒక పోస్టల్ స్టాంపు ను విడుదల చేసింది.

● యూడీహెచ్ఆర్ పత్రాలు 360 భాషల్లోకి అనువాదమై ప్రపంచ రికార్డు సాధించాయి.

తెలుసా

● పోలీసులపై ప్రజల్లో నెలకొన్న అభిప్రాయంలో ఏ మాత్రం తేడా రాలేదని మానవ హక్కుల సంస్థ తేల్చింది. అమెరికా ఇతర దేశాల్లో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో ప్రజల్లో అపనమ్మకం, భయం పెరిగాయని పలు నివేదికలు చెబుతున్నాయి.

● పూర్వ యుగోస్లేవియాలో యుద్ధం జరుగుతున్న మొదటి నెలలోనే 20 వేల మంది మహిళలు/అమ్మాయిలు అత్యాచారానికి గురైనారు.

● 1997 యాంటీ రేప్ చట్టాన్ని 9 ఏళ్ల తర్వాత విస్తరింపజేశారు. దీనిని ప్రభుత్వ నేరంగా పరిగణిస్తూ రేప్ నిర్వచనాన్ని ఇచ్చారు.

● యునైటెడ్ నేషన్స్ సెక్రటరీ జనరల్ ఆ ఏడాదంతా మానవ హక్కుల పరిరక్షణకు సంబంధించిన ప్రణాళికలు, సభలు-సమావేశాలు, ఉపన్యాసాలను ఏర్పాటు చేశారు.

● 1979లో తైవాన్‌లో షియా మింగ్ టెహ్ మానవ హక్కులపై నిర్వహించిన ప్రదర్శనలు చరిత్రకెక్కాయి.

● 2004లో మాల్దీవులు ఇతర దేశాల్లో ఖైదీలుగా ఉన్న సైబర్ డిసిడెంట్స్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఇంటర్నేషనల్ పెన్ ప్రదర్శనలు నిర్వహించింది.

● ప్రపంచంలో 2/3వ వంతు దేశాల్లో మరణశిక్షలను రద్దు చేసినా 2006లో 1591 మంది మరణశిక్షకు గురయ్యారు. వాస్తవంగా మరణ శిక్షలు పెరిగాయి. వీటిలో 91శాతం చైనా, ఇరాన్, పాకిస్తాన్, ఇరాక్, సూడాన్, అమెరికా సంయుక్త దేశాలవేనని కొన్ని నివేదికలు.

● ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ 2014లో ప్రపంచవ్యాప్తంగా 160 దేశాలలో మానవ హక్కుల ఉల్లంఘన పై పరిశోధించింది.

● ప్రపంచవ్యాప్తంగా 85 కోట్ల నిరక్షరాస్యులుంటే, వారిలో 70 శాతం మంది ఆడవారే.

● నైజీరియాలో మహిళల అక్షరాస్యత 53 శాతం ఉండగా, మొరాకోలో 34 శాతం. వీరందరూ రాజకీయంగా, ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారు.

● పపంచవ్యాప్తంగా 18 ఏళ్ల లోపున్న 3 లక్షల మంది పిల్లలను బాల సైనికుల్లా మార్చి బాల్యాన్ని దోపిడీ చేస్తున్నారు.

● ఇటీవలి యుద్ధాల్లో 20 లక్షల మంది పిల్లలు హతమార్చబడ్డారు. వికలాంగులైన పిల్లలు 40-50 లక్షల మంది, ఇల్లు వదిలిన నిరాశ్రయులు 12 లక్షల మంది, 10 లక్షల మంది పైనా అనాథలుగా అమ్ముడయ్యారు.

● ప్రపంచవ్యాప్తంగా 15 ఏళ్ల లోపు పిల్లలు 4 కోట్ల మంది సమాజ నిర్లక్ష్యానికి గురై వారి హక్కుల్ని కోల్పోయారని ఓ లెక్క

● ప్రపంచవ్యాప్తంగా సుమారు 2.7 కోట్ల మంది మానవ అక్రమ రవాణా బారినపడి బానిసలుగా ఉంటున్నారు.

కథ



ఒక్క రూపాయి...!

చిత్తలూరి సత్యనారాయణ

9133832246

అదే దారిలో వెళ్లాను మళ్లీ. నిజానికి నేను రోజూ వెళ్లే దారే అది. దాని రూపు మారిందంతే. మట్టి రోడ్డు కాస్తా సిమెంటు రోడ్డయింది. మట్టి రోడ్డు మీద కూర్చున్న అదే ముసలమ్మ మాత్రం... సిమెంటు రోడ్డు మీద కూడా అట్లాగే కూర్చుని వుంది రోజూ.

ఆమె ముందో తెల్లని బొచ్చె. అదే బొచ్చును తల మీద బోర్లించినట్టు తెల్లని తల. మా అమ్మ చేసిన తపాల చెక్క మాడిపోయినప్పుడు కనిపించినట్టు ముఖం. తీక్షణంగా మనుషులకోసం వెతుకుతున్న చురుకయిన చూపుల లోతు కళ్లు. ఆమె వృత్తి నిర్వహణలో అప్రమత్తతను చాటి చెబుతున్నాయి. టెన్షన్‌గా నేను ఆపీసుకెళ్లినట్లు ఆమె రోడ్డు మీదకొచ్చినట్లుంటది.

అంత దూరం నుంచే నన్ను కనిపెడుతూ వుంటుందేమో.. నాలాగే మరికొంత మందిని కూడా దారిలో దగ్గరవగానే.. "బాబ్బాబు ఒక్క రూపాయి... ఒక్క రూపాయి దానం చెయ్యి బాబు... ఒక్క రూపాయి.. ఒకే ఒక్క రూపాయి బాబూ..దాహం.." ఆమె మొదటి మాటలే వినిపించుకోనట్లు నటిస్తూ.. తననసలు గమనించనట్లే ఏదో ఆఘమేఘాల మీద పోతున్నట్లు వెళ్లిపోయాను... ఆమె దీనమయిన చూపు నా క్రీగంటిలో పడక పోలేదు.

ఆ ముసలమ్మ రోజూ అలాగే అడుగుతుంది.. రోజూ ఏమేస్తాం.. ఎవరో ఒకరు వేస్తారులే.. అయినా రోజూ ఇదొక బడయింది..విసుక్కుంటూ నాకు నేనే ఆఫీసుకు బయలు దేరాను.

అయ్యో ఒక్క రూపాయేస్తే నా సొమ్మేం పోయింది. నిజానికి జేబులో అయిదు రూపాయల చిల్లర కూడా వుంది ఆ ముసలమ్మ చేయి చాచినప్పుడు.. కానీ ఎంత మందికని ఎన్ని రూపాయలేస్తాం.. ఈ దేశంలో బిచ్చగాళ్లకు కొదవేముంది మరి... అయినా ఓ మనిషికి ఎన్ని రోజులని ఇస్తాం.. మనసొప్పుకోలేదెందుకో మళ్లీ..

ఆఫీసులో నా ఎదురుగా కూర్చుని నన్ను నిలదీస్తున్నట్టే వుంది ఆ ముసలమ్మ. పాపం ఆమె అక్కడే వుంటుంది రోజూ... మాసిపోయిన తల అలసిపోయిన బతుకును ప్రతిబింబిస్తుంది. ముడుతలు పడ్డా ఆ చర్మంలో కలవారి కుటుంబపు కాంతి పుంజమేదో కలలా గోచరిస్తుంది.. ఒకప్పుడు బాగా బతికిన నీడలేవో దోబూచులాడుతున్నాయా ముఖంలో.. అందరమ్మల్లో వుండే సాధారణ లక్షణమేదో స్ఫురించి.. ముఖ్యంగా మా అమ్మ కనిపించి.. మనసు చివుక్కుమంది.. మంచి నీటి గ్లాసును సగం ఖాళీ చేసి...ఫైలునేదో సరి చూసుకుంటూ.. మళ్లీ ఆమె ఆలోచనల పుస్తకంలోనే దూరాను.

నాలాంటి కొడుకులెవరయినా వుండి వుంటారేమో.. బతుకుదెరువుకోసం దూరంగా వెళ్లి వుంటారేమో.. ఈమె పేరున ఉన్న ఆస్తినంతా రాయించుకుని ఆనక తరిమేసిన టీవీ సీరియళ్ల కోడళ్లొచ్చిన కొడుకులయి వుంటారేమో.. ఆ వయసులో ఎందుకలా బిచ్చగత్తెలా మారి వుంటుంది మరి... అయినా ఇంత ఆలోచనెందుకు నాకు.. ఒక్క రూపాయోస్తే

సరిపోయేది కదా...!

ఎక్కడికెళతాను.. మరుసటి రోజు కూడా మళ్లీ అదే దారి.. అదే తప్పించుకోవాలనిపించే ఆమె చూపు.. ఈ రోజైనా ధైర్యంగా ఆమె కళ్లలోకి చూడాలన్నది నా చూపు...నా నిర్ణయాన్ని కలగంటుంది.. ఈ రోజే ఎలాగయినా ఒక్క రూపాయయినా వేయాలి..దృఢ నిశ్చయంతో జేబులో చేయి పెట్టాను నిజంగానే చిల్లర తగల్లేదు. ఆశగా బొచ్చె వైపు చూశాను. చిల్లరేమైనా ఇస్తుందేమో తన రూపాయి తను మినహాయించుకోమని అర్థం చేసుకున్నట్టుంది. బొచ్చెలోకి నిశితంగా చూస్తూ.. "యియ్యాల ఎవ్వరూ పైసా ఎయ్యలేదయ్యా.." దీనంగా ముఖం పెట్టి అంది..." అయ్యో ఇప్పుడెలా.. ఆ చిల్లరేదో నేనే తెచ్చుకుంటే బాగుండేది కదా! గర్వంగా చూద్దామనుకుంటే మళ్లి ముఖం చాటేసి వెళ్లాల్సి వస్తుందే ముసలమ్మ దగ్గరనుంచి ."చుట్టూ చూశాను.

దగ్గరనే వుంది చిల్లర కొట్టు. నాలుగడుగులేస్తే సరి. నిజం చెబితే చిల్లరిస్తాడేమో వందకయినా కొట్టతను. లేదా ఒక్క రూపాయే కదాని... తనే ఇచ్చి "ముసలమ్మకివ్వండి సార్!" అని గర్వం ప్రదర్శిస్తాడేమోలే అని.. కొట్టు దాకా వెళ్లాను. అతను చిల్లరసలే లేదని.. పైగా ముసలమ్మ కోసమని అటు చేయి చూపగానే.. ఓ పిచ్చి చూపొకటి నా మీద పారేసి.. తన పనిలో తాను నిమగ్నమయ్యాడు. నా జాలి చూపులు నన్నే వెక్కిరించాయి. తిరుగు ముఖం పట్టాను. నా ముఖాన్ని ముసలమ్మ కేసి తిప్పకుండా పాపం నా కోసం ఆశగా ఎదురు చూస్తూ వుండే వుంటుంది. చిల్లరకోసం కొట్టుకు రావడం గమనించే వుంటుంది.

మరుసటి రోజు నేనే ఓ అయిదు రూపాయల చిల్లర సిద్ధం చేసుకుని బయలు దేరాను. ఈ సారి నా తల కాస్త పైకి లేచింది. చూపుల్లో విశ్వాసపు వెలుగు. నాలుగడుగులు వడి వడిగా వేశాను.ముసలమ్మ రోజూ కుర్చుని వుండే ఆ చోటుకేసి నా విశ్వాసపు వెలుగును ప్రసరిస్తూ అంతే! ఒక్కసారిగా అదిరిపడ్డాను. వెలుగులోకి చీకటి ప్రవహించింది. చీకటిలోంచి నా మాటలు నాకే వినిపించాయి. అయ్యో.. అక్కడ ముసలమ్మ లేదేంటివాళ! చుట్టూ చూశాను అందోళన నిండిన కళ్లతో తప్పిపోయిన అమ్మ కోసం చూస్తున్న కొడుకులా. చోటేమయినా మార్చిందేమో! చుట్టూ పరికించాను. కనిపించలేదు. ఛ! తనకు కావలసినపుడేమో నేను దానం చేయలేక పోయాను. నేను వేద్దామనొచ్చినపుడేమో తను కనిపించకుండా పోయింది. బుర్ర తిరిగి పోతోంది.. జీవితాన్ని చెప్పుతో కొట్టాలనిపిస్తుంది. ఊపిరాడనట్టుగా అయింది మనసంతా. ఏం తోచక నిలబడ్డాను.

"ఎవరికోసం సార్ వెతుకుతున్నట్టున్నారు?" అప్పటిదాకా నన్నే గమనిస్తున్నాడేమో.. ఎర్రగా కాస్త దుబ్బుగా వున్నతను నా దగ్గరకొచ్చి నిలబడ్డాడు. దించుకున్న తలను ఎత్తి కంట్లోని చెమ్మను తుడుచుకుంటూ.." ఇక్కడా...? వేలు పెట్టి ఆ ముసలమ్మ రోజూ కూర్చునే చోటు వైపు చూపిస్తూ అడగబోయాను. నా ప్రశ్న పూర్తి కాకముందే నాకు కావాల్సిన సమాధానమేదో గ్రహించినవాడిలా.." ఓ ఆ ముసలమ్మా సార్! పాపం నిన్ననే చనిపోయింది." చెవిలోకి ఆ మాట చేరగానే తూలి పడిపోయిన వాడిలా అతని

భుజమ్మీద చేయి వేసి ఆగిపోయాను." ఏంటి మీరనేది?" ఆశ్చర్యంతో కూడిన బాధతో చూశానతని వైపు.

నడిరోడ్డు మీద చచ్చిపడి వున్న శవాన్ని చూసి కూడా ఎవరి దారిలో వాళ్లు తప్పుకుపోతూ వుంటే.. నేనే మున్సిపాలిటీ వాళ్లకు ఫోన్ చేశాను. అయినా మీరెందుకు సార్ అంత హైరానా పడతారు ..మీరొచ్చి కొద్ది కాలమే అయిందనుకుంటా ఈ వీధిలోకి.. ఇలాంటివన్నీ మామూలే సార్ ఈ గుడి వీధిలో.. నిత్యం ఆ గుడిలోని నల్ల రాళ్లను కొలిచి కొలిచి.. ఆ రాళ్లలోని కరకుదనం వీళ్ల గుండెల్లోకి వచ్చి చేరిందేమో సార్.. లేకపోతే నిత్యం వచ్చే పోయె భక్తులతో కిటకిటలాడే ఈ వీధిలో .. ఏ ఒక్కరూ స్పందించకపోవటమేమిటి?" అతనన్న మాటలతో నా మనసు మరింత వికలమయింది.

అతనే మళ్లి అన్నాడు.." నాది కూడా మీకు లాగే జాలి గుండె సార్.. పాపం నిన్న నేనూ ఒక్క రూపాయి కూడా వేయలేకపోయాను.. ఈ దారిలో గుడికెళ్లే ఇంత మందిలో ఎవరో ఒకరు ముఖం పెట్టి అడిగింది.. మాట తడబడుతున్నట్టు.. పెదాలు ఎండి పోయినట్టు.. ముడతల చర్మం మరింత పెళుసు బారుతున్నట్లు అనిపిస్తూనే వుంది గానీ నేనంతగా శ్రద్ధ పెట్టలేదు. నా జేబులో ఓ రెండు రూపాయల చిల్లర కూడా వుంది ఆ సమ యానికి. నేను చేయాల్సిన పని మరెవరయినా చేస్తారులే అన్న ధీమానో.. చూసేది ముసలమ్మోగా అనే అలసత్వమో గానీ.. పట్టించుకోకుండా వెళ్లిపోయాను.

అతనంతా చెబుతుంటే నా అనుభవమె చెబుతున్నాడా అనిపించింది విచిత్రంగా...!

"సరే ఇంతకి.." అని ఎలా జరిగింది?" అనే నా మాట నా నోట్లో వుండగానే అంతా అర్థమయినట్లు అతనే అంటున్నాడు మళ్లీ." అందుకే సార్.. ఇంతిదిగా చెబుతున్నాను.. మీరో నేనో .. మనలాంటి ఇంకెవరో .. ఒక్క రూపాయి వేసినా ఆ ముసలమ్మ.."

ఆందోళనా, ఆశ్చర్యం కలగలిసిన నా ముఖం కేసి చూస్తూ ఒక్క నిమిషం ఆగిపోయాడతనెందుకో...! బహుశా.. విషాదాన్ని గుర్తు చేసుకునే విరామమేమో. మా ఇద్దరి మధ్యన పేరుకున్న నిశ్శబ్దపు మంచును తొలగిస్తూ ...అతనే చెప్పటం మొదలెట్టాడు మళ్లీ.

ఆ ముసలమ్మకు ఎదురుగా రోడ్డుకవతల వైపు.. ఒక వాటర్ కొట్టు కూడా వుంది సార్. కొట్టతను ఎంత ప్రాధేయపడినా.."రూపాయిస్తేనే అర లీటరు నీళ్లయినా ఇస్తాను.. ఎళ్లెళ్లవే ఎళ్లు.. ఇదెమయినా కొత్తా నాకు.. అయినా ఇలా దాహం వేసిన బిచ్చగత్తెలందరికి అయ్యో పాపం అని నీళ్లిచ్చుకుంటూపోతే ఇక నా నెత్తిన గుడ్డె. ..? అంటూ చీదరించి తరిమేశాడట. చోద్యం చూసిన జనంలోంచి ఒకడంటే విన్నాను.

పాపం! ముసలి ప్రాణం... దాహంతో అలమటించి ...అలమటించి...చచ్చిపడి వుంటుంది..." చెబుతూనే వున్నాడతను.

సరిగ్గా అప్పుడు గుర్తొచ్చింది నాకు. ఆమె పూర్తి మాటలు వినిపించుకోకుండా... ఆ రోజు నేను విసురుగా వెళ్లి పోయిన సంగతి..

"బాబ్బాబు... ఒక్క రూపాయి ... ఒక్క రూపాయి... ఒకే ఒక్క రూపాయి బాబూ... ఆ కొట్టాయన రూపాయిస్తేనే గానీ గుక్కెడు నీళ్లివ్వడు.. ఈ రోజు పైసా యియ్యలేదెవ్వరూ...కనీసం ఈ మురికి కాల్వలో నీరయినా తాగి ప్రాణాలు నిలుపుకుందామనుకున్నాను... పైన బండలతో మూసి వేశారది కూడా... గొంతంతా దాహంతో ఎండుకుపోతోంది."

రోదసిలో ఏడాది



ఇప్పటి వరకు మనిషి అంతరిక్షంలోకి చేరడం ఓ పెద్ద సవాల్. దానికన్నా పెద్ద సవాల్ అక్కడ ఎక్కువ రోజులు గడపడం. ఇది సాంకేతికతకు పరీక్ష కాదు మనిషి శరీరానికి పరీక్ష. కొన్ని లక్షల ఏళ్లుగా భూమి గురుత్వాకర్షణ శక్తికి తగిన విధంగా శారీరిక నిర్మాణం జరిగింది. ఎముకలు, కండరాల దగ్గర నుంచి శరీరాన్ని బ్యాలెన్స్ చేసే చెవిలోని ద్రవాల వరకు ప్రతిదీ కూడా భూమి మీద జీవనానికి తగ్గట్టు పరిణామం చెందినవే. ఇప్పుడు అకస్మాత్తుగా అంత రిక్షంలో జీవించడమం టే మనిషి వల్ల అవుతుందా? వివిధ రేడియే షన్ల ప్రభా వం కూడా వ్యోమ గాములపై ఉంటుం ది. అందుకే 'వన్ ఇయర్ క్రూ' రోదసి ప్రాజెక్ట్. దాని వివరం మీ కోసం...

అమెరికన్ వ్యోమగామి స్కాట్ కెల్లీ, రష్యన్ వ్యోమగామి మిఖాయిల్ కోర్నియెన్కోలను ఈ ప్రాజెక్ట్‌కు ఎంపిక చేసి అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి పంపారు. వారు అక్కడ 340 రోజుల పాటు ఉన్నారు. ఈలోగా సుమారు 5440 సార్లు భూమి చుట్టూతా ప్రదక్షిణలు చేశారు. ఏడాదంతా అక్కడ గడిపినా ఆ పరిస్థితులకు వాళ్లు అలవాటు పడలేకపోయారు. అంతా కూడా అసహజంగా అనిపించేదట. ఈ ప్రాజెక్ట్ చేయడానికి కారణం... సుదూరంలోని అంగారక గ్రహం మీదకు మనిషిని పంపాలనే యోచన చేస్తున్నాయి అంతరిక్ష సంస్థలు. వెళ్లి రావడానికి రెండున్నరేళ్లకు పైగా సమయం పడు తుందని అంచనా. సాంకేతిక అడ్డంకులన్నీ ఒక ఎత్త యితే మనిషి శరీరం అనుకూలిస్తుందా అన్నది పెద్ద పరీక్ష. దానికి సన్నద్ధత కోసమే ఈ ప్రాజెక్ట్.

మనిషికేం జరుగుతుంది

అంతరిక్షంలోకి వెళ్లగానే భారరహిత స్థితి వల్ల తొలుత శారీరక వ్యవస్థలోని కీలక సెన్సరీ మోటార్ వ్యవస్థ అస్తవ్యస్తం అవుతుంది. చెవి లోపలి భాగం.... మనిషి ఒక్క ఉదుటున ఎక్కడికో పడిపో తున్నట్టు గిరగిరా తిరుగుతున్నట్టు అనుభూతి చెందుతుంది. దాన్ని నియంత్రించేందుకు బ్యాలెన్స్ వ్యవస్థ అనేక ప్రయత్నాలు చేస్తుంది. ఇంతలో కళ్లేమో... గిరగిరా తిరగడంలేదు ఎక్కడికి జారిపడటం లేదనే విషయాన్ని మెదడుకు చేరవేస్తాయి. ఈ వైరుధ్యాలు అసందిగ్ధతలోకి నెట్టివేస్తాయి. వికారం, తలనొప్పి వంటి సమస్యలు రెండు మూడు రోజులు వదలవు. ఆర్బిటల్ లాబోరేటరీలోని వాయు వ్యవస్థలోకి వ్యోమగాములు వదిలిన కార్బన్-డై-ఆక్సైడ్ ఇతర వాయువులు పైకి చేరి వారి తలల వద్ద కంటికి కనిపించని మేఘంలా తేలుతుంటాయి. దీని వల్ల తలనొప్పి మరింత ఎక్కువవుతుంది. శరీరంలోని మిగతా ద్రవాలు కూడా పైకి చేరి సైనస్‌లలో నిండిపోతాయి. అందుకే అంతరిక్షంలో వ్యోమగాముల ముఖాలు బాగా ఉబ్బిపోయినట్టు కనిపిస్తాయి. అస్థిపంజరం మిగతా ఎముకల వ్యవస్థ అవసరం ఉండదు. దీనివల్ల ఎముకలు ఖనిజాల్ని కోల్పోతూ వాటి పునరుత్పత్తి తగ్గిపోతుంది. తొలి నెలలో ఒక శాతం ఎముకల సాంద్రత కోల్పోతారు. భూమిపై ఇలా అవ్వాలంటే వయసు పైబడుతున్న మనిషికి ఏడాది పడుతుంది. మరిన్ని రోజులుంటే పెళు సుబారిపోతాయి. రక్తం నడుం కింది భాగానికి బాగా సరఫరా అయ్యేందుకు వ్యోమగాములు కంప్రెషన్ కఫ్‌లను తొడ భాగాలకు ధరించుకుంటారు. విటమిన్-డి సప్లిమెంట్లను తీసుకుంటారు. కొన్ని సమస్యల్ని వ్యాయామం, వాయు వ్యవస్థల ద్వారా తగ్గించుకోవచ్చు కానీ, అంతరిక్షానికి వెళ్లి వచ్చిన చాలా మంది వ్యోమగాములు కంటి సమస్యలతో బాధపడుతుంటారు. కనుగుడ్లు నొక్కుకుపోవడం, కంటి నరాలు ఉబ్బిపోవడం వల్ల ఈ సమస్యలు వస్తున్నాయని హైటెక్ కెమెరాలను వాడి చేసిన పరీక్షల్లో తేలింది. సెరెబ్రోస్పైనల్ ద్రవాలు కనుగుడ్డు వెనుక నుంచి ముందుకు తోస్తున్నందున ఇలా జరుగుతోందని భావిస్తున్నారు. మనిషి శరీరమే కాదు మనసు కూడా రోదసి పరిస్థితులకు తగినట్టు రూపొందలేదు. అందుకే నాసా వ్యోమగాముల మానసిక స్థితిని అంచనా వేసేందుకు రెండు వారాలకు ఓసారి మానసికవేత్తలతో మాట్లాడిస్తుంది. వ్యక్తిగత జర్నల్స్‌ను వారానికి మూడు సార్లు రాయిస్తుంది. అతి ఒంటరితనాన్ని తట్టుకోగలు గుతున్నారో లేదో కూడా సమస్యే. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకునే కెల్లీకి, కోర్నియెంకోకు అభిజ్ఞాన, దృష్టిపర, వైద్య పరీక్షల్ని నిర్వహించింది. వీటిని అక్కడకు వెళ్లక ముందు, వెళ్లిన తర్వాత, వెళ్లొచ్చాక విడివిడిగా చేసి ఓ నివేదిక రూపొందిస్తారు. ఈ ఏడాది మార్చ్‌లో వారు భూమికి తిరిగి వచ్చారు. సోయిజ్ కమాండర్ సెర్గీ వోల్కోవ్ వీరిని కజకిస్తాన్‌లో సురక్షితంగా నేలకు దించాడు. కోర్నియెంకోకు మొత్తం భూమే మిస్సయిన భావన కలిగిందట. వాసనలు, చెట్లను. ఇవన్నీ కూడా ఉన్నట్టు దిగ్భ్రమకు లోనయ్యేవాడట. ఓసారైతే ఏదో బాగా కాలిన వాసన వస్తే నిజమనుకుని అంతటా పరిశీలించాడని చెప్పుకొచ్చాడు. అందుకే చెట్ల చిత్రాల్ని గోడలకు తగిలించుకున్నాడు. అక్కడకు వెళ్లాక భూమిపై చేసే దినచర్యలైన చాలా పనుల్ని వాళ్లు చేయలేదు. నడకలు, స్నానాలు లేవు. గాలి ఒంటికి తగులుతున్న అనుభూతి కూడా లేదు. నిటారుగా అమర్చిన పడకపై నిద్రించారు. చెమట, మూత్రం నుంచి శుద్ధి చేసిన నీటిని తాగారు. ఇదీ అంతరిక్షంలో ఓ ఏడాది. ఫలితాలు అందాక అంగారకునిపైకి మనిషి మనిషిగానే వెళ్లగలడా అని తెలుతుంది.



- అనన్య ప్రసిద్ధ్

మానవీయతకు పట్టం..

సామాజిక సమస్యలను పట్టిచూపడంతో పాటు, మానవీయ విలువలకు పట్టం కడుతూ రచయిత్రి మీనాక్షీ శ్రీనివాస్ వెలువరించిన కథలు 'నిశీథిలో నక్షత్రం'. ఈ సంకలనంలోని 22 కథల ద్వారా రచయిత్రి ఇతివృత్తం రీత్యా వైవిధ్యతను, శైలి రీత్యా పరితలను ఆకట్టుకోగల నిపుణతను ప్రదర్శించారు. ఈ పుస్తకంలో తొలికథ 'ఆన్‌లైన్‌లో పెళ్లి చూసివద్దాం రండి!' ద్వారా తనెంత వైవిధ్యంగా ఆలోచించగలరో నిరూపించారు. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో జరుగుతున్న పెళ్లిచూపుల తంతును... మరింత ముందుకు తీసుకెళ్లి భవిష్యత్‌లో పెళ్లిళ్లు ఎలా జరుగుతాయో ఆసక్తికరంగా చెప్పారు. అలాగే.. 'సాఫ్ట్‌వేర్' కథలో ప్రస్తుత సాఫ్ట్‌వేర్ రంగంలోని ఉద్యోగుల్ని, డబ్బు పిచ్చి మనుషుల్నీ వారి మధ్యనున్న అనుబంధాల్నీ దూరం చేస్తున్న వైనం కనబడుతుంది. తమ ఆస్తిపాస్తులను, జవసత్వాలను కన్నమమకాంతో బిడ్డలకోసం దారపోసి, ముసలితనంలో పిల్లల నిరాదరణకు, స్వార్థానికి బలైపోయి... బతుకువెళ్లదీస్తూన్న వృద్ధుల వ్యథలను కళ్లకు కట్టారు 'నిశీథిలో నక్షత్రం' కథలో. కన్నబిడ్డలు నిరాదరించినా... వారిని ఆదుకొనేందుకు అవినాష్ లాంటి ఉత్తములు వుంటారని చెపుతూ, పాత్రోచితమైన శీర్షికతో హృద్యంగా ఈ కథను మలిచారు రచయిత్రి.

సరోగసీ ప్రక్రియ దుర్వినియోగమౌతున్న తీరును ఎండగట్టిన మరో మంచి కథ 'అమ్మకాని(కి) అమ్మ'. కథ శీర్షికలో ఒక ట్విస్టు పెట్టారు రచయిత్రి.

రచన : నిశీథిలో నక్షత్రం
రచయిత : మీనాక్షి శ్రీనివాస్
పేజీలు : 270
వెల :125
ప్రతులకు : మహీధర పబ్లికేషన్స్, కాకినాడ,
సెల్ : 9492837332

రైలు యాక్సిడెంట్‌లో భర్తను కోల్పోయి, ప్రాణాపాయ స్థితిలో వున్న బిడ్డను బతికించుకోడానికి ఓ తల్లిపడే ఆవేదనను తన స్వార్థానికి ఒక డాక్టర్ ఎలా ఉపయోగించుకున్నాడు, ఆ తల్లి గర్భాన్ని అమ్మకానికి పెట్టుకునే స్థితికి కారణమైన వైద్య వ్యవస్థను, రైలు యాక్సిడెంట్ జరిగితే... ఎంత పెద్ద మొత్తంలో ఖర్చయినా, అదంతా ప్రభుత్వమే భరిస్తుందన్న విషయం కూడా ప్రజలకు తెలియకపోవడం వల్ల వారు ఎంత మోసపోతున్నారనే అంశాన్ని ఈ కథ ద్వారా రచయిత్రి చర్చకు పెట్టారు. పిల్లలను బతికించుకోడానికి, తనను తాను కాపాడుకోడానికి తన గర్భాన్ని అమ్మకానికి పెట్టి, బిడ్డలు కనలేని తల్లులకు తాను సాయపడుతున్నానన్న తృప్తినైతే మిగుల్చుకోగలిగింది గానీ, ఈ పని వల్ల తన కన్నబిడ్డలను దూరం చేసుకోవాల్సి వస్తుంది.

ముందు తరాల గురించిన ఆలోచన లేకుండా సహజ వనరులన్నింటినీ విచ్చలవిడిగా దుర్వినియోగం చేయడం వలన ముందుతరాల వారికి గుక్కెడు నీళ్లుగానీ, పరిశుభ్రమైన గాలిగానీ, విద్యుత్ వంటి వాటికి విలవిలలాడాల్సి వస్తుందని రచయిత్రి తన దూరదృష్టిని ప్రదర్శించారు 'ముందుంది ముసళ్లపండగ' కథలో. తమ బిడ్డలకు ఆస్తులు సంపాదించి పెడితేనే సరిపోదనీ, హాయిగా బతికేందుకు అవసరమైన గాలీ, నీరు, పర్యావరణం కూడా అవసరమని చెబుతూ... ప్రస్తుతం ఈ వనరులన్నీ దుర్వినియోగమవున్నాయని అన్యాపదేశంగా చెబుతారు. మనిషి బతకడానికి కూడా ఆక్సిజన్‌ను పెట్టుకోవాల్సిన దుస్థితి ఎంత భయంకరంగా వుంటుందో రచయిత్రి ఒక కల ద్వారా భవిష్యత్‌ను కళ్లకు కడతారు. కలే ఇంత భయంకరంగా వుంటే... నిజంగానే అలాంటి పరిస్థితే వస్తే ఎలా వుంటుందో.... ఊహించడానికి కూడా ధైర్యం చాలడంలేదు. అలాగే... స్వార్థాలు పెరిగి, అహం తారాస్థాయికి చేరి మనుషులు ఎలా మారుతున్నారో తెలిపే కథ 'నీ నువ్వూ- నా నేనూ'. ఇవేకాదు... ఈ పుస్తకంలోని ప్రతి కథా ఏదోక సామాజిక సమస్యను స్పృశించినదే. మనసును హత్తుకొనేదే. 'షరతులూ వర్తిస్తాయ్', 'లోపలి మనిషి' వంటి అనేక కథలు ఆసాంతం చదివిస్తాయి.

- రాజాబాబు కంచర్ల

కొత్త పుస్తకాలు

హాయిగా చదివించే కథలు

నవతరం సాహిత్యానికి దూరంగా ఉంటోందన్నమాట వాస్తవం కాదని వర్ధమాన కథా రచయిత్రి సంజీవనీ కుసుమ్ తన "హిమ బిందువులు" కథా సంపుటి ద్వారా రుజువు చేసారు. మొత్తం పదకొండు కథలున్న ఈ సంపుటిలో దేనికవే హాయిగా చదివిస్తాయి. సమాజంలోని సీరియస్ అంశాల జోలికి పోకుండానే ఈ కథలను రచయిత్రి నడిపించారు. అన్ని కథలూ ఆత్మీయంగా పలకరిస్తాయి. కథలలోని పాత్రలన్నీ మన చుట్టూ ఉన్న మనుషులవే అన్పిస్తుంది. ఈ సంపుటిలోని 'ఇందిరా–గోపాల్ నిలయం ' కథ తల్లి దండ్రుల పట్ల పిల్లలకు ఉండాల్సిన బాధ్యతని గుర్తు చేస్తుంది. 'ఎలుకల బోను' కథ హాస్య ప్రధానంగా సాగుతూ మధ్యతరగతి జీవితాల్లోని సమస్యలకు అద్దం

హిమ బిందువులు
(కథా సంపుటి)
రచన : సంజీవని కుసుమ్
పేజీలు:144
వెల:100 రూ.
ప్రతులకు: శైలి ప్రచురణలు మండపాక రోడ్డు, పైడిపర్రు, తణుకు

పడుతుంది. 'మల్లెపూలు' కథని మనసుకు హత్తుకునేలా రాసారు. 'కాదేది అరువుకు అనర్హం' కథలో 'నూర్జహాన్' పాత్ర చాలా ఆసక్తి కలిగిస్తుంది. తర్వాత కథలో కూడా ఈ పాత్ర కన్పిస్తుంది. మానవ సంబంధాల మమకారాలను 'పాడని పాటది ఏ రాగం' కథ వివరిస్తుంది. 'నీ కోసం జీవితమంతా ' కథలో శశి, రియాజ్‌ల ప్రేమకథకు అర్థాంతరమైన ముగింపు ఇవ్వడం అంత బాగోలేదు. 'పచ్చిరొయ్యలు' కథ మత్స్యకారుల జీవితాలను ప్రతిబింబిస్తుంది. 'మట్టి కలలు', 'అనగనగా', బ్లూ స్టూడియో' తదితర కథలు చదివింపజేస్తాయి. అయితే పుస్తకం నిండా అక్షరాల దోషాలు చిరాకు కలిగిస్తాయి. వ్యాకరణ దోషాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. వాక్య నిర్మాణాల్లో మరికొంత పరిణతిని సాధించగలిగితే ఇంకా మంచి కథలు రాసే అవకాశాలున్నాయి. మొత్తం మీద చదివించే కథలను అందించిన సంజీవని కుసుమ్ ప్రయత్నం అభినందనీయం.

-బెందాళం క్రిష్ణారావు

కాబూలీవాలా కోల్'కత'

రవీంద్రుని కథతో 'కాబూలీవాలా' ప్రపంచమంతటా పరిచమయ్యాడు. ఆ దేశం నుంచి ఈ దేశం తిరిగే అతడి విలక్షణ జీవన విధానం చాలామందికి ఇప్పటికీ కొత్తగానే అనిపిస్తుంది. కాబూలీవాలాను చూడగానే టక్కున గుర్తుపట్టేసే ఆహార్యమూ ఉంది. మరి ఆ కాబూలీవాలా ఆచూకీ ఇప్పటికీ ఉందా..? కథలో వాడు కోల్‌కతాలో ఇంకా తిరుగుతున్నాడా..? కాబూలీవాలా కోల్'కథ' మీ కోసమే.

19వ శతాబ్దంలో సుదూర ఆఫ్ఘన్ ఎడారుల నుండి భారత్‌కు చేరుకున్న చిరు వర్తకులు వీళ్లు. పెద్ద తలపాగ లేదా పాకోల్, పైజామా, వంటి సాంప్రదాయ వస్త్రధారణని కలిగుంటారు. ఒకప్పుడు కోల్‌కత నగరం వీరికి తాత్కాలిక నివాసమే అయినా ఆంగ్లో–ఆఫ్రికా, ఇండోపాక్ యుద్ధాలు వీరి మనుగడను అప్పట్లో ప్రశ్నార్థకంలో పడేశాయి. భారత్, పాక్ విభజన కారణంగా సొంతదేశానికి చేరుకోలేని కొందరు కాబూలీవాలాలకు కోల్‌కతా స్థానిక ప్రదేశమైంది. నేడు బెంగాలీలుగా సంబోధిస్తున్న దాదాపు 5000 మంది కాబూలీవాలాల వృత్తిలో కొన్ని మార్పులు చోటుచేసుకున్నా జీవన శైలి, ఆహార్యం, భాష వంటి వాటిలో ఇప్పటికీ వారి సంస్కృతి ఉట్టిపడుతుంది. రవీంద్రనాథ్ ఠాగూర్ 'కాబూలీవాలా' కథలో చిరువ్యాపారి రహమత్ పాత్ర ద్వారా భారత్‌కు పరిచయం చేసిన కాబూలీవాలా ఎప్పుడో దేశంలో తిరిగినా 19వ శతాబ్దం తొలి అంకంలో అతడి గమ్యం మలుపు తిరిగింది. 1839లో చోటుచేసుకున్న ఆంగ్లో–ఆఫ్ఘన్ యుద్ధంలో భాగంగా అప్పటి బ్రిటీషు పాలనలో ఉన్న భారత్‌లోని కలకత్తాలో తమ సైన్య ప్రధాన కార్యాలయాన్ని ఏర్పరుచుకుంది బ్రిటిష్ ప్రభుత్వం. అప్పట్లో దక్షిణ ఆఫ్ఘనిస్తాన్ నుండి కలకత్తాకు సులభంగా చేరుకునే వీలుండడంతో కాబూలీవాలాలు ఈ ప్రాంతంలో వర్తకులుగా కొనసాగేవారు. ఎండు ఖర్జూరం, బాదం, పిస్తా, ఇంగువ వంటి వాటితో పాటు స్థానిక ఆఫ్ఘన్ పర్వతాల్లో లభించే ఔషధ మొక్కల ద్వారా తయారుచేసే సహజసిద్ధమైన రబ్బరు (లేటెక్స్)ను అమ్మి డబ్బు సంపాదించేవారు. అనతి కాలంలోనే కలకత్తాలోని పెద్ద నగరాలతోపాటు పరిసర ప్రాంతాలకి వీరి వర్తక కార్యకలాపాలు వ్యాపించాయి. కలకత్తా నగర వీధుల్లో ఆఫ్ఘన్ సాంప్రదాయ ఆహార్యంతో కనిపించే ఈ వర్తకులందరూ ఆఫ్ఘనిస్తాన్‌లోని కాబుల్ ప్రాంతానికి చెందిన వారు కావడంతో స్థానిక బెంగాలీ కుటుంబాలు వీరిని కాబూలీవాలాలుగా సంబోధించేవి. అప్పటి బ్రిటిష్ పాలనలో కలకత్తా అత్యంత అభివృద్ధి చెందుతున్న నగరం కావడంతో ఇక్కడ కాబూలీవాలాలకు ఎక్కువ వ్యాపార అవకాశాలు లభించాయి. 20వ శతాబ్దం నాటికి మరింత ప్రాచుర్యాన్ని పొందిన ఈ వర్తకులను బెంగాల్ సాహిత్యంలో కాబూలీ సమాజంగా సంబోధించేవారు. స్థానికంగా లభించే ఉత్పత్తులను విక్రయించేందుకు వర్తకులుగా ఇక్కడికి చేరుకున్న కాబూలీవాలాల్లో కొందరు ప్రభుత్వ అనుమతి కలిగిన రుణదాతలుగా మారితే, ఎలాంటి అనుమతులు లేకుండానే స్థానికులకు డబ్బులు అరువిచ్చేవారు మరికొందరు.

కాబూలీ–బెంగాలీ

భారత్‌లో కాబూలీవాలాల వ్యాపారం సజావుగానే సాగినా భారత్–పాక్ యుద్ధం అనంతరం 1947లో పాకిస్థాన్ ప్రత్యేక దేశంగా ఏర్పడంతో అఫ్ఘన్ నుండి భారత్‌కు చేరుకునే వాయవ్య ప్రాంతపు మార్గాన్ని కోల్పోయారు. అంతర్జాతీయ సరిహద్దులు ఏర్పడడంతో ఆ సమయంలో తిరిగి ఆఫ్ఘన్‌కి వెళ్లడానికి పర్యాటక అనుమతి పత్రాలు లేని కారణంగా చాలా మంది కాబూలీవాలాలు భారత్‌లోనే ఉండిపోవాల్సి వచ్చింది. సరిహద్దు సమస్యల కారణంగా బారత్ నుండి బైటికెళ్లలేని కాబూలీవాలాలు స్థానికతకి సంబంధించి ఎన్నో అవరోధాల్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. తమ వృత్తి వ్యాపారాలని కోల్పోవడంతోపాటు ఈ దేశంలో వీరికి ఎలాంటి గుర్తింపు లేని కారణంగా ప్రభుత్వ రుణాలను కూడా పొందలేకపోయారు. అలా కాబూలీవాలాలు మన దేశంలోని స్థానిక వృత్తుల్లో కొనసాగుతూ కోల్‌కతా ప్రాంతీయులుగా నివాసాలని ఏర్పరుచుకున్నారు. 1979లో ఆఫ్ఘనిస్తాన్‌లో చోటుచేసుకున్న యుద్ధం కారణంగా భారత్‌కు శరణార్థులుగా వచ్చిన ఆఫ్ఘన్‌లలో కొందరు కాబూలీవాలాలు తమ కుటుంబానికి చెందిన వారిని కలుసుకోగలి గారు. కొందరు బెంగాలీలుగా స్థిరపడ్డారు. భారత్ స్థానికతను సంతరించుకున్న కాబూలీవాలాల కుటుంబాల్లో ఈద్ వేడుకలు ఇరు దేశాల పద్ధతుల్లో జరుపుకుంటారు. కుటుంబంలో జరిగే శుభకార్యాల్లో, పండుగ సమయాల్లో అఫ్ఘన్ జాతీయ నృత్యం అట్టాన్‌ని తప్పక నిర్వహిస్తారు. చాలాసేపు వృత్తాల్లో గిరగిరా తిరిగే ఈ నాట్యం ఎంతో వైవిధ్యంగా ఉంటుంది. రుబాబ్, సర్నేయ్ లాంటి వాయిద్యాలు, సాంప్రదాయ వేషధారణతో అఫ్ఘన్ సంస్కృతిని కాపాడుకుంటున్నారు. తమ మూలాల్ని కోల్పోకుండా ఇక్కడి సమాజంతో కలిసిపోయి సరికొత్త సంస్కృతిని ఆవిష్కరించారు కాబూలీవాలాలు.

– శారద

ఆల్మండ్ కేక్



కండెన్స్‌డ్ పాలు-రెండు చెంచాలు
ఉప్పు-పావు చెంచా
పాలు-కప్పు
సోడా ఉప్పు-పావు చెంచా
పసుపు రంగు- పావు చెంచా
నిమ్మకాయ ఎసెన్స్-పావు చెంచా
మైదాపిండి- ఒక కప్పు
బాదంపప్పు-75 గ్రాములు
బేకింగ్ పౌడరు-ఒక చెంచా
వెన్న-5 చెంచాలు
బాదం ఎసెన్స్-పావు చెంచా
ఐసింగ్ పంచదార-కొంచెం

తయారీ విధానం:

ముందుగా ఒక గిన్నెలో వెన్నను వేసి కరిగించి అందులో కండెన్స్‌డ్ పాలు, బాదం ఎసెన్స్, నిమ్మకాయ ఎసెన్స్ (సుగంధం కోసం), పాలని పోసి బాగా గిలకొట్టుకోవాలి. తరువాత ఒక పాత్రలో మైదాపిండి, ఉప్పు, బేకింగ్ పౌడర్, సోడా ఉప్పు, పసుపు రంగు, బాదంపప్పు ముక్కలు వేసి బాగా కలుపుకోవాలి. తర్వాత సిద్ధమైన మిశ్రమాన్ని అవెన్‌లో పెట్టి 370 డిగ్రీల ఫారన్‌హీట్ వరకు వేడి చేయాలి. తర్వాత అవెన్‌లో తయారైన కేక్‌ను వెంటనే జాగ్రత్తగా బయటకు తీసి చల్లారిన తరువాత అందులో ఐసింగ్ పంచదారను వేసి సర్వ్ చేసుకోవాలి.

బోస్టన్ టీ కేక్

కావాల్సిన పదార్థాలు

పాలు-కప్పు
సోడా ఉప్పు-స్పూన్
గుడ్డు-1
పంచదార-2 టీ స్పూన్‌లు
మీగడ- 2 టీ స్పూన్‌లు
వెన్న-అర టీ స్పూన్



తయారీ విధానం:

ఒక గిన్నెలో జల్లించుకున్న మైదాపిండిని వేసి అందులో మీగడ మరియు ఉప్పు కలిపి మెత్తగా పేస్టులా తయారు చేసుకోవాలి. తరువాత సిద్ధం చేసిన మైదాపిండిలో వెన్నను వేసి కలిపి ముద్దలా చేసుకోవాలి. తర్వాత ఒక గిన్నెలో పాలు, సోడా కలిపి అందులో పగలకొట్టిన గుడ్డు సొనను వేసి బాగా గిలకొట్టాలి. తర్వాత దానిని సిద్ధం చేసుకున్న మైదాపిండిలో కలుపుకోవాలి. అవెన్‌లో కేక్ టిన్స్ తీసుకుని 350 డిగ్రీల ఫారన్‌హీట్ మీద ఉడికించుకోవాలి. అంతే బోస్టన్ టీ కేక్ రెడీ.

రిచ్ ఫ్రూట్ కేక్

దోసపండ్లు -120 గ్రాములు
కిస్‌మిస్ -50 గ్రాములు
పంచదార -100 గ్రాములు
తేనె-1స్పూన్
నీరు-3/4 కప్పు
బేకింగ్ పౌడరు-1 స్పూన్
యాలకుల పొడి -1/4 స్పూన్
ఉప్పు-పావు చెంచా
బాదంపప్పు -25 గ్రాములు
బెర్రీస్ -25 గ్రా
వెన్న - 100 గ్రా.
కండెన్స్‌డ్ పాలు -అర చెంచా
లవంగాలు -పావు చెంచా
జాజికాయ పొడి -పావు చెంచా

తయారీ విధానం:

ఒక గిన్నెలో వెన్న, పంచదారను కలిపి పాకంలాగా తయారు చేసుకోవాలి. తరువాత మరొక గిన్నెలో చిన్న చిన్న ముక్కలుగా కోసుకున్న దోసపండ్లు, తేనె, నీళ్ళని కలిపి గ్యాస్ మీద పెట్టి ఉడికించుకోవాలి. ఉడికిన తరువాత దించుకుని పక్కన పెట్టి చల్లార్చుకోవాలి.తర్వాత ఇంకొక గిన్నెను తీసుకుని అందులో ఉడికిన పండు, జల్లించుకున్న మైదాపిండి, పంచదార మిశ్రమం, ఉప్పు, వెన్న, బేకింగ్ పౌడర్, కండెన్స్‌డ్ మిల్క్, బేకింగ్ పౌడర్, యాలకుల పొడి, జాజికాయ పొడి దంచుకున్న లవంగాలు వీటినన్నింటినీ బాగా కలుపుకుని పక్కన పెట్టుకోవాలి. తరువాత 12 సెం.మీ ఉన్న కేక్ డబ్బా లేదా టిన్‌లో గోధుమ రంగు గల కాగితము (బ్రౌన్ పేపర్) వేసి దానిపై సిద్ధం చేసుకున్న మిశ్రమాన్ని వేసి అవెన్లో 350 డిగ్రీల ఫారన్‌హీట్ మీద ఉడకబెట్టుకోవాలి. గంట తరువాత చల్లారిన కేక్‌ని మూత గట్టిగా ఉన్న డబ్బాలో పెట్టుకోవాలి. 4 గంటల తరువాత సర్వ్ చేస్తే సరి.

స్ట్రాబెర్రీ స్పాంజ్ కేక్



కావాల్సిన పదార్థాలు

మైదాపిండి - 200గ్రాములు
పంచదార -200 గ్రాములు
కోడిగుడ్లు -ఆరు
బేకింగ్ పౌడరు- పావు టీ స్పూను
వెనీలా పౌడర్ - టీ స్పూను
స్ట్రాబెర్రీ ఫుడ్ కలర్ - కొద్దిగా
స్ట్రాబెర్రీ ఎసెన్స్ - 2 టీస్పూనులు
స్పాంజ్ కేక్ మధ్యలో పెట్టేందుకు పంచదార పాకం - అర లీటరు
గిలకొట్టిన క్రీమ్ -అరకిలో
స్ట్రాబెర్రీ క్రష్ - 400 మి.లీ
తాజా స్ట్రాబెర్రీలు - పావుకిలోపైన అలంకరించేందుకు
గిలకొట్టిన క్రీమ్ - 200 గ్రా

తయారీ విధానం

కోడిగుడ్లలోని పచ్చసొననీ, తెల్లసొననీ వేరుచేసి పెట్టుకోవాలి. తర్వాత తెల్లసొనలో పంచదార వేసి బాగా గిలకొట్టాలి. పచ్చసొనలో వెనీలా పొడి, స్ట్రాబెర్రీ ఎసెన్స్, స్ట్రాబెర్రీ ఫుడ్ కలర్, బేకింగ్ పౌడర్ వేసి బాగా కలపాలి. తరువాత రెండు సొనల మిశ్రమాలను కలపాలి. మిశ్రమాన్ని కేకు గిన్నెలో పోసి 190 డిగ్రీల సెంటీగ్రేడు దగ్గర అవెన్‌లో సుమారు 15 నిమిషాలు ఉడికించాలి. తర్వాత దానిని తీసి చల్లారనివ్వాలి. చల్లారిన స్పాంజ్ కేక్‌ను రెండు ముక్కలుగా కోయాలి. కోసిన ముక్కలపై పంచదార పాకం పోయాలి. తర్వాత ఒక కేకు ముక్క మీద క్రీమ్‌ను పూయాలి. తరువాత స్ట్రాబెర్రీ క్రష్ వేసి, దాని మీద స్ట్రాబెర్రీలను పేర్చాలి. తర్వాత దానిమీద మరో సగాన్ని పెట్టాలి. తర్వాత మరలా దానిపై క్రీమ్‌ను పూసి లవ్ ఫ్రూట్ స్ట్రాబెర్రీలను పెడితే రెడీ.

లిటిల్ స్టార్

హాయ్ ఫ్రెండ్స్ నేను టాలీవుడ్ స్టార్‌ని! ఇది నా చిన్ననాటి ఫోటో ఇంతకీ నేనెవరో చెప్పండి?

చుక్కలు కలపండి



నీడ గుర్తించండి

ఇక్కడ చిన్నారి బొమ్మతో పాటు కొన్ని నీడలనుంచాం. వాటిలో తన అసలైన నీడని గుర్తించి సున్నాచుట్టేయండి.

లెక్కించండి

ఇక్కడున్న చతురస్రంలో కొన్ని కూడికలని ఇచ్చాం. అయితే వాటిలో కొన్ని అంకెలు మిస్సయ్యాయి. ఒక్కో వరుసలో ఉన్న అంకెలు వాటి ఎదురుగా ఉన్న గుర్తుల ఆధారంగా మిస్సయిన అంకెల్ని కనిపెట్టి అక్కడ రాసేయండి!

6	+		=	14
+		+		+
	+	9	=	16
=		=		=
13	+		=	

30	=	17	+	13
=		=		=
16	=	9	+	7
+		+		+
14	=	8	+	6

ఆకులతో బొమ్మ

మనింటి ముందు రాలి పడిపోతుండే పచ్చి ఆకులు, ఎండుటాకులతో జంతువు బొమ్మ ఎలా చేయెచ్చో ఇక్కడ ఇచ్చాం! దాన్ని గమనించి మీరూ తయారుచేసేయండే!



కనిపెట్టండి

బన్నీ వాళ్ల గార్డెన్‌లో ఇంట్లో వుండే కొన్ని వస్తువులను దాచిపెట్టాడు. కింద ఇచ్చిన బొమ్మల ఆధారంగా అవెక్కడున్నాయో కనిపెట్టి సున్నాచుట్టేయండి.

దారి కనుక్కోండి

ఇక్కడున్న కుక్కపిల్ల తన ఆహారాన్ని తెచ్చుకునేందుకు బయలుదేరింది. దారులన్నీ గజిబిజిగా ఉండడంతో ఎటువెళ్లాలో తెలియడంలేదు. మీరు ఆ దారిని కనిపెట్టి దానికి సాయపడండి.



కాలి చిత్రకారిణి

పిల్లలూ! అంగవైకల్యం ఉన్న వారు ఏ పనీ చేసుకోలేరనీ, వారికి ఎవరోఒకరి సాయం అవసరమనే మాటలు తరచూ వినపడుతూనే ఉంటాయి. అయితే అలాంటివన్నీ వట్టి అపోహలని అవయవలోపం ఉన్న వారు కూడా అందరిలాగే జీవించగలరని రుజువుచేసింది 9 ఏళ్ల దామిని. రాయ్‌పూర్‌లోని ఒక మధ్య తరగతి కుటుంబంలో అంగవైకల్యంతో పుట్టింది దామిని సేన్. పుట్టుకతోనే రెండు చేతులు కోల్పోవడంతో ఈ అమ్మాయిని పెంచడం కష్టమంటూ కొందరు పెదవి విరిచారు. తన పనులు తను చేసుకోలేదంటూ బంధువులు చులకనగా మాట్లాడినా తల్లి మాధురి మాత్రం తనని అక్కున చేర్చుకుంది. ప్రత్యేకమైన చిన్నారిలా కాకుండా తన అన్న అక్కతో సమానంగా దామిని కూడా అన్ని పనులూ చేసుకునేలా ప్రేరణనిచ్చింది. తల్లి అందించిన ప్రోత్సాహంతో కాలి వేళ్లతో తల దువ్వుకోవడం, బట్టలు వేసుకోవడం, వంటపని ఇలా అన్ని పనులనీ సొంతగా చేసేయగలదు.



దామినిని మొదట స్కూల్‌లో చేర్చుకునేందుకు యాజమాన్యం నిరాకరించినా తన చురుకైన ప్రవర్తనతో అందరినీ మెప్పించి చదువుకునేందుకు అనుమతి పొందింది. కాలి వేళ్లతో అక్షరాలు దిద్దిన ఈ అమ్మాయి చదువులో ముందుండటమే కాదు పదవ తరగతిలో 80 శాతం ఉత్తీర్ణతని సాధించింది. ఇదే కాదు తను అందమైన పెయింటింగ్స్‌కూడా వేయగలదు. చిన్నతనం నుండే కాలి వేళ్లలో స్కెచ్ పెన్‌ను పట్టి బొమ్మలేయడాన్ని గమనించిన తల్లిదండ్రులు ఆమెని పెయింటింగ్‌లో ప్రోత్సహించారు. తనకి ఇష్టమైన ఈ కళతో గంటలో 3డి పెయింటింగ్స్ వేసి గత సంవత్సరం గిన్నిస్ రికార్డుని సొంతం చేసుకుంది. ఇటీవల బెంగుళూరులో జరిగిన ఇండియన్ ఇన్‌క్లూజన్ సమిట్‌లో ఒక ప్రసంగాన్ని కూడా ఇచ్చింది. మన శరీరంలో ఒక భాగాన్ని కోల్పోయామనే భావనతో కాకుండా అందరితో మనమూ సమానమనే భావన కలిగుంటే ఎలాంటి వైకల్యాన్నయినా జయించవచ్చనేది దామిని మాట. ఐఏఎస్ ఆఫీసర్‌గా మారి తనలాంటి వారందరికీ సాయపడాలనుకున్న దామిని సేన్ కల నిజమవ్వాలని కోరుకుందాం!

ఆధారాలు

అడ్డం

2. వశం (2)
4. నక్షత్రం (2)
6. కవిత్వం రాసేవాడు(2)
8. గాయం (2)
9. ఆనవాయితీ (3)
11. మణి (3)
16. సంతోషం (2)
17. కొరత(3)
18. మిల మిల మెరిసే కాంతిలో సగం (2)
21. వేడుక (3)
23. సిగ్గు (3)
25. విచిత్రం (2)
26. కాపలా కాసేవాడు (2)
28. ప్రవాహం (2)
29. శూన్యం (2)

పదవికాసం - 43

కూర్పు: రావెళ్ళ

1		2	3		4			5
6	7						8	
	9	10			11	12		
13				14				15
16			17				18	
		19			20			
	21		22		23		24	
25							26	27
		28			29			

నిలువు

1. గుడిసె (2)
3. లెక్కల వివరణ (3)
4. పద్మం (3)
5. కీడు (2)
7. పువ్వు (2)
8. పాట (2)
10. బంధుత్వం (2)
12. చెవి కింది భాగం (2)
13. వేడుక (3)
14. మంచి గంధం (3)
15. కాన్పు (3)
19. ఆత్రం (2)
20. చెమ్మ (2)
21. అంగడి (2)
22. కలర్స్ (3)
23. దరిద్రుడు (3)
24. తిరగబడ్డ శరీరం (2)
25. ఆతిథ్యం (2)
27. పురె (2)

సుడోకు

4	6	8		3		5	7	
		2		5		8	1	
1	3				9	6		
		4	1	9	5	7		
9								4
		1			3		9	
					4		2	1
	4					9		8
			5					

గతవారం జవాబులు

3	6	4	2	1	8	5	7	9
1	7	9	5	6	4	8	2	3
5	8	2	3	7	9	1	6	4
7	1	3	8	2	6	9	4	5
8	9	6	4	3	5	2	1	7
2	4	5	7	9	1	6	3	8
4	2	8	1	5	3	7	9	6
6	5	7	9	4	2	3	8	1
9	3	1	6	8	7	4	5	2

1 న	ల్ల	2 ధ	నం		3 తి	4 క	మ	5 క
జ		స్వి		6 క		వి		న్యా
7 రా	ను		8 లా	ల	న		9 చి	శు
నా		10 ఆ		ప		11 బి		ల్క
	12 పా	న	కం		13 వి	కా	రి	
14 నా		తి		15 క		రి		16 స
17 ఖా	దీ		18 త	ప	సి		19 కా	రా
ది		20 మే		ర్ధి		21 టీ		స
22 బం	గ	ళా	లు		23 లం	కా	పు	రి

చేమంతుల లోకం

'సిటీ బ్యూటిఫుల్'గా పిలిచే ఛండీగఢ్ నగరానికి చామంతి మాల వేస్తుంది సెక్టార్ 33లోని టెర్రేస్డ్ గార్డెన్‌లో జరిగే చామంతుల ప్రదర్శన. క్రిశాంతెమమ్ షోగా పిలిచే ఈ ప్రదర్శనను ఈ ప్రదర్శన చూసేందుకు ఇరాన్, కెనడాల నుంచి కూడా వీక్షకులు వస్తారు. వందల రకాల బంతి పూలు, చామంతులతో రకరకాల ఆకృతులను రూపొందిస్తారు. బంతి పూల పడవలు, చామంతుల గొడుగులు ఇలా పూల లోకం తీర్చిదిద్దుతారు కళాకారులు. జంతువుల రూపాలు, పంజాబీ, హర్యానీ సంస్కృతి చిహ్నాలు, పల్లె వాతావరణం, పూల లోగిళ్లు, రంగవల్లులు ఇలా అన్నీ ముద్ద బంతులతో ముద్దుగా పేర్చుతారు. చిన్నారులకు ప్రత్యేక కార్యక్రమాలుంటాయి. ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేస్తారు. డిసెంబర్ తొలి పక్షంలో నిర్వహించే ఈ ప్రదర్శన పదేళ్లకు పైగా క్రమం తప్పకుండా చండీగఢ్ ప్రజల్ని పలకరిస్తోంది. చిట్టి చేమంతులు, స్పైడర్, ఫుట్‌బాల్, పోమ్ పోమ్ వంటి 250కు పైగా రకాలతో 850కు పైగా ప్రదర్శకులు చేమంతుల లోకాన్ని పూదోటంతా పరుస్తారు. ఈలోగా మీరూ ఈ చేమంతుల్ని కనులతో ముద్దాడండి.

భూమికి దర్వాజా దివిటీ



తుర్క్‌మెనిస్తాన్‌లోని ఓ దివిటీ ఉంది. అది మొత్తం భూమికే కాగడా అని కూడా అనుకోవచ్చు. అగ్నికీలల్ని ఎగజిమ్ముతూ నాలుగు దశాబ్దాలుగా జ్వలిస్తూనే ఉన్న ఈ జ్యోతి వెలుగులు ఎప్పటికి ఆగిపోతాయో తెలీదు. భూగర్భం నుంచి విరజిమ్మే సహజవాయువు దీని ఇంధనం. ఇంతకీ ప్రకృతి వింత అంటే కాదు. మనిషే నిప్పంటించాడు. అది ఆగకుండా మండుతూనే ఉంది. వందకు పైగా అడుగుల లోతుండే ఈ క్రేటర్‌ను దర్వాజాగా పిలుస్తారు. కొందరు 'డోర్ టు హెల్'గాను అంటారు. మృతభూమితో నిండిన ఎడారి ప్రాంతం మధ్యలో 70 మీటర్ల చుట్టుకొలతతో ఉండే దర్వాజా క్రేటర్ తుర్క్‌మెనిస్తాన్ రాజధాని అస్ఘాబాట్‌కి 260 కి.మీ. దూరంలో ఉంటుంది. 1970ల్లో ఇక్కడ చమురు నిల్వలున్నాయనే ఉద్దేశంతో తవ్వకాలు జరిపారు. బోరింగ్ చేశారు. కానీ విషవాయువులు ఒక్కసారిగా ఎగజిమ్మడంతో చుట్టు పక్కల ప్రాంతాలకు ఉపద్రవం ఎదురవుతుందని భయపడి ఆ వాయువులకు నిప్పుపెట్టారు. కొన్ని గంటలు, రోజుల్లో వాయువంతా మండిపోతుందనుకుంటే అది 45 ఏళ్లుగా రగిలిపోతూనే ఉంది. అంతర్భాగం ఖాళీ అవడంతో ఒక్కసారిగా భూమి కుంగిపోయింది. అలా ఓ క్రేటర్ ఏర్పడింది. రాత్రుళ్లు దీని ప్రకాశాన్ని చూసేందుకు పర్యాటకులు వస్తారు. చుట్టుపక్కల ప్రాంతంలో గుడారాలు వేసుకుని పార్టీలు చేసుకుంటారు. లోపలి భాగం 1000 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉన్నా వెలుపల భాగం ఎడారి రాత్రుల చలి కాచుకునేలా ఉంటుంది. ఇదో ప్రత్యేక అనుభూతి. 2013లో కెనడాకు చెందిన జార్జ్ కొరౌనిస్ అనే సాహసికుడు క్రేటర్ అడుగు భాగానికి చేరుకుని అక్కడ అడుగుపెట్టిన తొలి మానవుడిగా రికార్డు సృష్టించాడు. వేడిని తట్టుకునే ప్రత్యేక సూట్‌ను ధరించి అక్కడ తిరిగిన జార్జ్ కొంత మట్టిని సేకరించి తెచ్చాడు. దానిపై పరీక్షలు జరిపితే అంత ఉష్ణోగ్రతలోను మీథేన్ ఇతర విష వాయువులను తట్టుకుని ఓ రకం బ్యాక్టీరియా మనగలుగుతోందని తేలింది.

Check List

Book Number	KNSR02BK47	Date	03/09/22
Front Cover	yes	Back Cover	Yes
Blank Pages	No		
Missing Pages	No		
Prepared By	Mounika	Cutting By	Mouni
Scanned By	Shameena	Pages	29